www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -349 శుక్రవారం 27 మార్చి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545



# మరో ఘోరం

## 14 మంది సజీవదహనం

### మార్కాపురంలో టిప్పర్ లారీని ఢీకొన్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు





- మరో 20 మందికి గాయాలు
- హైదరాబాద్ నుంచి పామూరు వెళ్తుండగా ఘటన
- బస్సు డీజిల్ ట్యాంక్ పేలడంతో చెలరేగిన మంటలు
- ఏపీ బస్సు ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి..
- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు,
- గాయపడిన వారికి రూ.50వేలు పరిహారం
- ప్రమాదంపై సీఎం చంద్రబాబు సీఎం రేవంత్ విచారం.



**మార్కాపురం,మార్చి 26 ,ప్రజావినికిడి,**
మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సుతో పాటు టిప్పర్‌లోనూ మంటలు చెలరేగాయి. ప్రమాదంలో బస్సులోని 14 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వారి మృతదేహాలను వెలికితీశారు. మరో 28 మందికి గాయాలయ్యాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంతో బస్సు, టిప్పర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. బస్సును హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించారు. **మిగతా 2లో...**

### నేడు రాష్ట్రాలతో సిఎంలతో

# ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

### పశ్చిమాసియా పరిస్థితులపై రాష్ట్రాల కు వివరించే ఛాన్స్



**న్యూఢిల్లీ,మార్చి 26 ,ప్రజావినికిడి,**
పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్‌గా సమావేశం కానున్నారు. శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన.. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్ అనుసరిస్తున్న విధానాలను **మిగతా 2లో...**

# చర్చలంటూనే దాడులు

- బట్టబయలైన ట్రంప్ కుట్రం 0ఇరాన్ నేవీ చీఫ్ మృతి
- హోర్ముజ్ గుండా వెళ్లే నౌకలపై ఇరాన్ టోల్ ఫీజు ?
- మిత్ర దేశాల నౌకలకు అనుమతి
- సీరియస్‌గా ఆలోచించాలంటూ ట్రంప్ హెచ్చరికలు


2లో.

### స్పీకర్ ట్రైబ్యునల్, ఇద్దరు ఎమ్మెల్యేలకు

# తెలంగాణ హైకోర్టు నోటీసులు



**హైదరాబాద్,మార్చి 26 ,ప్రజావినికిడి,**
తెలంగాణ స్పీకర్ ట్రైబ్యునల్‌కు రాష్ట్ర హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఎమ్మెల్యేల అనర్హత విషయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలో స్పీకర్ ట్రైబ్యునల్‌తో పాటు **మిగతా 2లో...**

# అసెంబ్లీని నడపలేక క్రీడాపోటీల ఎత్తుగడ : కేటీఆర్


2లో.

# ప్రపంచంలో మోస్ట్ పాపులర్ నేతగా ప్రధాని మోదీ...


2లో.

# ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

### సర్వే నుంచి రిజిస్ట్రేషన్ వరకు..

- అంతా ఒకే గొడుగు కిందకు
- ఒకే క్లిక్‌తో సమస్త భూ సమాచారం
- ప్రతి సర్వేనెంబర్‌కు భూధార్ నెంబర్
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,మార్చి 26 ,ప్రజావినికిడి,**
తెలంగాణ భూపరిపాలనలో సరికొత్త శకం ఆరంభం కాబోతోందని గత ప్రభుత్వ హయాంలో ధరణి తెచ్చిన చిక్కుముడులను విప్పుతూ, రైతులకు అత్యంత పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడమే లక్ష్యంగా కొత్తగా రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ **మిగతా 3లో...**

# విద్య వైద్యానికి మరిన్ని నిధులు

- వాటికి అవసరమైన ఫండ్ కేటాయిస్తాం
- విద్య, వైద్య రంగాలపై సీఎం రేవంత్‌రెడ్డి
- ఎన్ఆర్ఐ డాక్టర్ల సేవలను వినియోగించుకుంటాం -అందుకోసం ప్రత్యేక వెబ్‌సైట్
- బోధనాస్పత్రుల్లో పని చేసే వైద్యులకు ప్రోత్సాహకాలు
- పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందించటమే ధ్యేయం
- అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో ముఖ్యమంత్రి సమాధానం


2లో.


2లో.

# సర్కారీ బడుల్లో చేపల కూర..

### రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

- ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనంలో చేపల కూర
- విద్యార్థుల కోసం ప్రత్యేకంగా తిలాపియా చేపల పెంపకం
- ఈ చేపలో ఒకే ముల్లు ఉండటంతో పిల్లలకు సురక్షితం
- అసెంబ్లీలో మంత్రి వాకిటి శ్రీహరి కీలక ప్రకటన

# చర్చలంటూనే దాడులు

**టెహ్రాన్, న్యూఢిల్లీ,మార్చి 26 ,ప్రజావినికిడి,**
ఇరాన్‌తో చర్చలు జరుగుతున్నాయని, ఐదు రోజులపాటు దాడులను వాయుదా వేస్తున్నామంటూ ట్రంప్ చేసిన ప్రకటన కుట్రపూరితమని తెలిపోయింది. ఆ ప్రకటన అనంతరం కూడా ఇరాన్‌పై దాడులు కొనసాగాయి. ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో గురువారం ఆ దేశ నేవీ చీఫ్ అలీరేజా మృతి చెందారు. ఇరాన్ సెంట్రల్ సిటీ ఇష్ఫాన్ సహా ఇరాన్ వ్యాప్తంగా విస్తృతంగా దాడులు జరిపినట్టు ఇజ్రాయిల్ మిలటరీ ప్రకటించింది. అనేక ప్రాంతాల్లో ఇరాన్ మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపినట్టు మిలటరీ ప్రకటన వెలువడింది. మరోవైపు అంతర్జాతీయంగా చమురు రవాణాకు అత్యంత కీలకమైనదిగా భావించే హార్ముజ్ జలసంధి మార్గంలో సాగే నౌకలకు టోల్ ఫీజు విధించే అంశంపై ఇరాన్ పార్లమెంట్ కసరత్తు చేస్తోంది.ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌కి అత్యంత సన్నిహితమైన ది ఫార్స్, తస్నిమ్ వార్తా సంస్థలు ఈ మేరకు కథనాలు ఇచ్చాయి. ''ఇరాన్ సార్వభౌమాధికారాన్ని, నియంత్రణను, పర్యవేక్షణ ను అధికారికంగా ప్రకటించేందుకు ఒక ప్రణాళికను అనుసరించాలని ఇరాన్ పార్లమెంట్ భావిస్తోంది. అదే సమయంలో ఫీజు వసూలు చేయడం ద్వారా కొంతమేర ఆదాయం కూడా సృష్టించుకోవాలని యోచిస్తోంది.'' అని పార్లమెంట్ సభ్యుడు మహ్మద్‌రెజా కౌచిని ఉటంకిస్తూ ఈ వార్తా సంస్థలు తెలిపాయి. ''ఇది చాలా సర్వసాధారణం, ఇతర కారిడార్ల గుండా సాగేటప్పుడు చెల్లించే రవాణా ఫీజు మాదిరిగానే ఇక్కడ కూడా చెల్లించాల్సి ఉంటుంది. హార్ముజ్ జలసంధి కూడా ఒక కారిడారే.'' అని ఆ ఎంపీ వ్యాఖ్యానించారు. ఆ మార్గానికి భద్రతను మేం కల్పిస్తున్నపుడు నౌకలు, చమురు ట్యాంకర్లు అటువంటి ఫీజులు చెల్లించడం కూడా సాధారణమేనని ఆయన వ్యాఖ్యానించారు.

**నేవీ చీఫ్‌ను చంపేశాం : ఇజ్రాయిల్**
ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ నావికాదళ కమాండర్ అలీరెజా తంగ్సిరిని హత్య చేశామని ఇజ్రాయిల్ ప్రకటించింది. గతరాత్రి జరిగిన వైమానిక దాడుల్లో తంగ్సిరితో సహా ఇతర సీనియర్ నావికా కమాండర్లు మరణించినట్టు ఇజ్రాయిల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ తెలిపారు. కాగా ఈ వార్తను ఇరాన్ వెంటనే ధ్రువీకరించలేదు.

**ఇరాన్‌కు డ్రోన్లు ఉవార్తలు అబద్ధం : రష్యా**
ఇరాన్‌కు రష్యా డ్రోన్లు పంపుతోందంటూ వచ్చిన వార్తలను క్రెమ్లిన్ ఖండించింది. ఫైనాన్షియల్ టైమ్స్‌లో వచ్చిన ఆ వార్తలు అసత్యాలని పేర్కొంది. ''మీడియాలో అనేక అబద్ధాలు ప్రచారమవుతున్నాయి. వాటిపై దృష్టి పెట్టకండి.'' అని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కొవ్ విలేకర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. టెహ్రాన్‌కు డ్రోన్లు పంపించే క్రమంలో రష్యా ఉందని, మార్చి నెలాఖరు నాటికి అది పూర్తవుతుందని పశ్చిమ దేశాల ఇంటెలిజెన్స్ అధికారులను ఉటంకిస్తూ ఫైనాన్షియల్ టైమ్స్ ఒక వార్తా కథనాన్ని ప్రచురించింది.

**పరోక్ష చర్చలు జరుగుతున్నాయన్న పాక్**
యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా, ఇరాన్ మధ్య పరోక్ష చర్చలు జరుగుతున్నాయని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దర్ ధృవీకరించారు. ఈ 'శాంతి చర్చలు' గురించి వస్తున్న వదంతులన్నీ అనవసరమైనవని ఆయన వ్యాఖ్యానించారు. పాక్ మధ్యవర్తిత్వంతో ఈ చర్చల ప్రక్రియ సాగుతోందని తెలిపారు. టర్కీ, ఈజిప్ట్ వంటి దేశాలు ఇందుకు మద్దతునిస్తున్నాయన్నారు.

**చర్చల్లేవు.. అమెరికా ప్లాన్‌ను సమీక్షిస్తున్నామన్న ఇరాన్**
అమెరికాతో చర్చలు లేదా సంప్రదింపులు జరగడం లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగ్చి స్పష్టం చేశారు. అయితే మధ్యవర్తుల ద్వారా పలు సందేశాల మార్పిడి జరుగుతోందన్నారు. ఇరాన్ ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని మమ్మల్ని వేడుకుంటోందని ట్రంప్ ప్రచారం చేసుకుంటుండగా అరగ్చి వాటిని కొట్టిపారేశారు. అందుకు భిన్నంగా అమెరికా ప్రతిపాదనను సమీక్షిస్తున్నామని మాత్రమే చెప్పారు. ప్రస్తుతానికి చర్చలు జరిపే ఆలోచన లేదన్నారు. 'మా వైఖరులను తెలియజేయడం లేదా అవసరమైన మేరకు హెచ్చరికలు జారీ చేసే సందేశాలే మధ్యవర్తుల ద్వారా సాగుతున్నాయని, వాటిని చర్చలు అని పిలవరాదని ప్రభుత్వ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన స్పష్టం చేశారు.

# మరో ఘోరం

**మొదటిపేజీ తరువాయి**
గురువారం తెల్లవారు జామున ఆరుగంటల సమయంలో ఈ ఘోరం జరిగింది. ఘటనాస్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మార్కాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.బస్సు తెలంగాణలోని జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కనిగిరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటన జరిగిన సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో బస్సు వెనుక భాగంలో ఉన్నవారు బయటకు రాలేక మృతిచెందినట్లు తెలుస్తోంది. ముందు భాగంలో ఉన్నవారు ప్రాణాలతో బయటపడ్డారు. మృతుల్లో కనిగిరి, వింజమూరు, ఉదయగిరి ప్రాంతాలకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ఘటనాస్థలాన్ని మార్కాపురం జేసీ శ్రీనివాసులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. మృతుల వివరాలు.. సీహెచ్ మనోజ్‌కుమార్ (18), వింజమూరు, సీహెచ్ సుజాత (45), వింజమూరు, సీహెచ్ మేఘన (19), వింజమూరు, టి. నరేంద్ర (25), నల్లగొండ్ల, టి. చందన (21), నల్లగొండ్ల, టి. చందు (6), నల్లగొండ్ల , కె. ప్రకాశ్ (17), అయ్యవారిపల్లె, కె.అయ్యన్న (18), (ఎర్రబొట్లపల్లె) వి. గురవయ్య (60), చింతగుంట్ల, కె.అబ్రహం (42), చోడవరం, పి.మహేంద్రరెడ్డి (17), చోడవరం రామచంద్ర ప్రవీణ్ (21), చోడవరం, ఎ.సౌజన్య (22), పెదారికట్ల ఉన్నారు. ఈ ప్రమాదంపై సీఎం చంద్రబాబు,ప్రధాని మోడీ, మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తెలంగాణలోనినిర్మల్ నుంచి నెల్లూరుకు ఈ బస్సు వెళుతున్నట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలన్నారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. బస్సు ప్రమాదంపై మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు.
మార్కాపురం సమీపంలో రాయవరం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 13 మంది ప్రయాణికులు సజీవ దహనమైన ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 13 మంది సజీవ దహనం అయ్యారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతి కి లోనయ్యానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ ప్రమాదానికి గల కారణాలను జిల్లా అధికార యంత్రాంగం నుంచి వివరాలు తీసుకున్నానని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా పవన్ కల్యాణ్ తెలిపారు. టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతి కావడం అత్యంత విషాదకరమని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఈ దుర్ఘటనలో పలువురు సజీవదహనం కావడంపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తక్షణమే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా ఉన్నతాధికారు లను మంత్రి అదేశించారు. ఈ ప్రమాద ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందగానే.. హుటాహుటిన విజయవాడ నుంచి రాయవరానికి హోం మంత్రి అనిత బయలుదేరారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని బాధిత కుటుంబాలకు ఈ సందర్భంగా మంత్రి అనిత భరోసా ఇచ్చారు. ఈ ప్రమాద ఘటన కారణంగా చేపట్టిన సహాయక చర్యలను మంత్రి అనిత ఎప్పటికప్పుడు అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. రాయవరం వద్ద ప్రమాద ఘటనలో మృతుల ఆత్మలకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు. 13 మంది ప్రయాణికులు సజీవ దహనం కావడంపై విచారం వ్యక్తం చేశారు. బాధిత కటుంబాలకు అండగా ఉంటామన్నారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. మృతులు, క్షతగాత్రుల వివరాలు సేకరించి.. వాటిని వారి బంధువులకు తెలియపర్చాలని మార్కాపురం జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఆదేశించినట్లు తెలిపారు. ప్రయాణాల్లో నిబంధనలు పాటించాలని డ్రైవర్లకు సూచించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలంటూ బస్సు డ్రైవర్లకు స్పష్టం చేశారు. బస్సుల్లో ప్రయాణికులను జాగ్రత్తగా గమ్యస్థానాలకు చేర్చేలా చూడాలని వారిని మంత్రి సవిత కోరారు.
సజీవ దహనం ఘటన తీవ్ర ఆవేదనకు గురి చేసిందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని జిల్లా అధికారులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు. ఘటనాస్థలిలో బాధితులకు సహాయ చర్యలు ముమ్మరం చేయాలని మంత్రి సూచించారు. ఈ ప్రమాద ఘటనపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హామీ ఇచ్చారు. ఈ ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే అధికారులు, స్థానిక ఎమ్మెల్యేతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలను మంత్రి గొట్టిపాటికి అధికారులు వివరించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బస్సులో ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారకరమన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన తన సానుభూతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని మంత్రి గొట్టిపాటి తెలిపారు.

# విద్య వైద్యానికి మరిన్ని నిధులు

**హైదరాబాద్,మార్చి 26 ,ప్రజావినికిడి,**
విద్య, వైద్య రంగాలకు కేటాయించే నిధుల్లో కోత విధించే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వాటికి చాలినంత ఫండ్ కేటాయిస్తామని ఆయన తెలిపారు. తెలంగాణలో వైద్య విద్యనభ్యసించి విదేశాల్లో స్థిరపడిన ప్రముఖ వైద్యులుడ ఇక్కడకు వచ్చినప్పుడు ప్రభుత్వ దవాఖానాలు, బోధనాసుపత్రుల్లో వారి సేవలను వినియోగిం చుకునేలా ప్రణాళికలను రూపొందిస్తామని చెప్పారు. ఇందుకోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉప నేత తన్నీరు హరీశ్‌రావు, ఆ పార్టీ సభ్యుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌డ ఆరోగ్యశ్రీ బకాయిల అంశాన్ని లేవనెత్తారు. వారి ప్రశ్నలకు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమాధానమిచ్చారు. ఈ దశలో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకునిడ వైద్యారోగ్య శాఖలో ప్రభుత్వం చేపడుతున్న పలు సంస్కరణలను సోదాహరణంగా వివరించారు. రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు వర్తించే విధంగా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకాన్ని ఇటీవలే ప్రవేశపెట్టామని గుర్తు చేశారు. ఏదైనా కారణం చేత కుటుంబ పెద్ద చనిపోతే ప్రభుత్వం ఆ కుటుంబానికి అండగా ఉంటుందనే ధీమాను ఆ పథకం కల్పిస్తుందని వివరించారు. రాష్ట్రంలోని బోధనాసుపత్రుల్లో ఆరోగ్యశ్రీని అమలు చేసి, అక్కడి వైద్యులకు ప్రత్యేక ప్రోత్సాహకాలను అందజేస్తామని తెలిపారు. ఆస్పత్రుల నిర్వహణ, వైద్య సేవల



పర్యవేక్షణడ ఈ రెండింటి బాధ్యతలను ఒక్కరికే కాకుండా వేర్వేరు విభాగాలుగా మారుస్తామని చెప్పారు. వైద్యులను కేవలం వైద్య సేవలకే పరిమితం చేస్తామని పేర్కొన్నారు.
ప్రస్తుతం ఎల్‌వోసీ అనే విధానం కేవలం నిమ్స్‌కే పరిమితమైందని గుర్తు చేశారు. దాన్ని అన్ని బోధనాసుపత్రులతోపాటు సనత్‌నగర్, అల్వాల్ తదితర ప్రాంతాల్లోని టిమ్స్‌లకు కూడా వర్తింపజేస్తామని వెల్లడించారు. ప్రభుత్వ వైద్య రంగంలో త్వరలో మరో పది వేల పడకలను అందుబాటులోకి తెస్తామని సీఎం చెప్పారు. తద్వారా పేదలకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తామని హామీనిచ్చారు. ఆరోగ్యశ్రీకి సంబంధించి గత బీఆర్ఎస్ హయాంలో కేటాయించిన నిధులను, ప్రస్తుత పరిస్థితితో పోల్చి సీఎం ఏకరువు పెట్టారు. గతంలో ఆ పథకానికి ప్రతినెలా రూ.52 కోట్లను ఖర్చు చేస్తే, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రూ.89 కోట్లను ఖర్చు చేస్తున్నామని వివరించారు.
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఆరోగ్య శ్రీ కింద మొత్తం రూ.2,408.51 కోట్లను ఖర్చు చేశామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చే నాటికి ఆ పథకం బకాయిలు రూ.600 లక్షలు పేరుకు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికి ఆ బకాయిలు రూ.727 కోట్లకు చేరాయని, అంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏర్పడ్డ బకాయిలు కేవలం రూ.127 కోట్లేనని స్పష్టం చేశారు. ఇందులో ప్రభుత్వ ఆస్పత్రులకు సుమారుగా రూ.496 కోట్లు, ప్రయివేటుకు రూ.231 కోట్లు చెల్లించాల్సి ఉందని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతినెలా రూ.102 కోట్ల విలువైన వైద్యసేవలందిస్తే, ఇప్పుడు రూ.184 కోట్ల సేవలందుతున్నాయని చెప్పుకొచ్చారు.
ఆ పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంచిన తర్వాత వైద్యసేవలు రెట్టింపయ్యాయని వ్యాఖ్యానించారు. గతానికి భిన్నంగా తాము సీఎంఆర్ఎఫ్‌కు సంబంధించి పూర్తి పారదర్శకంగా ఆన్‌లైన్ విధానాన్ని తీసుకొచ్చి, పేదలను ఆదుకుంటున్నామని తెలిపారు. 2023 డిసెంబరు 7 నుంచి ఇప్పటి వరకు సీఎంఆర్ఎఫ్ కింద రూ.2046 కోట్ల ఆర్థిక సాయం చేశామని వివరించారు. పేదల వైద్యానికి ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ ద్వారా మొత్తం రూ.4,500 కోట్లను ఖర్చు చేశామని వెల్లడించారు. రానున్న రోజుల్లో వైద్యారోగ్యశాఖలో మరిన్ని సంస్కరణలు తీసుకొచ్చి, పేదలకు మరింత నాణ్యమైన వైద్యాన్ని అందిస్తామని సీఎం ఈ సందర్భంగా తెలిపారు.

# నేడు సిఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

**మొదటిపేజీ తరువాయి**
వివరించనున్నట్లు సమాచారం. అదేవిధంగా ఆయా రాష్ట్రాల సన్నద్ధత, సహకారంపై చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. అయితే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని-సీఎంల వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్న వివరాలను సీఎస్‌లకు వెల్లడించి.. ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ సూచించనున్నట్లు సమాచారం. ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ.. యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశానికి సిద్ధమవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో పశ్చిమాసియా యుద్ధం కారణంగా తలెత్తిన సంక్షోభంపై కీలక సూచనలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో చమురు, గ్యాస్‌పై విపరీతంగా వదంతులు వ్యాపిస్తున్నాయి. మధ్యప్రాచ్యం యుద్ధం కొనసాగితే.. ఎదురయ్యే ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలన్న దానిపై మోడీ దిశానిర్దేశర చేయనున్నారు. గత నెల 28 నుంచి పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా లీ ఖమేనీ హతమయ్యాడు. దీంతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. గల్ఫ్ దేశాల్లోని ఇంధన, గ్యాస్ క్షేత్రాలపై క్షిపణులతో విరుచుకుపడింది. అంతేకాకుండా హార్ముజ్ జలసంధిని కూడా మూసేసింది. దీంతో ప్రపంచ దేశాల్లో చమురు, గ్యాస్ కష్టాలు తీవ్ర స్థాయికి చేరాయి. ఇప్పటికే ఆయా దేశాల్లో అత్యవసర పరిస్థితులు అమలు అవుతున్నాయి. అలాగే భారత్‌లో కూడా కరోనా కాలం నాటి లాక్‌డౌన్ పరిస్థితులు వస్తాయంటూ పుకార్లు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# ప్రపంచంలో మోస్ట్ పాప్యులర్ నేతగా ప్రధాని మోదీ...

**న్యూఢిల్లీ,మార్చి 26 ,ప్రజావినికిడి,**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా మరోసారి నిలిచారు. అమెరికాకు చెందిన ప్రముఖ డేటా అనలిటిక్స్ సంస్థ 'మార్నింగ్ కన్సల్ట్' నిర్వహించిన సర్వేలో ఆయన 68 శాతం అప్రూవల్ రేటింగ్‌తో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. మార్చి 2 నుంచి 8వ తేదీ మధ్య ఈ సర్వే నిర్వహించారు. ఈ సర్వే ఫలితాలను బీజేపీ నేతలు స్వాగతిస్తూ, ప్రధానిపై ప్రశంసలు కురిపించారు.
ఈ విషయంపై ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య స్పందిస్తూ, "ప్రధాని మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచే ఉత్తమ నేత. ఇప్పుడు ప్రధానిగా ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా కొనసాగుతున్నారు. కేవలం సర్వేల ఆధారంగానే కాకుండా, ఆయన జీవితాంతం చేసిన సేవ వల్లే ఈ గుర్తింపు లభించింది" అని అన్నారు.యూపీ మంత్రి డానిష్ ఆజాద్ అన్సారీ మాట్లాడుతూ, "మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధిలో కొత్త శిఖరాలను అందుకుంది. ప్రపంచ పురోగతిలో భారత్ కీలక పాత్ర పోషిస్తుందని నిరూపించాం. ఆయన నాయకత్వం వల్లే ప్రపంచ దేశాలతో మన సంబంధాలు బలపడ్డాయి" అని వివరించారు. ఇదే అభిప్రాయాన్ని బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్, మహారాష్ట్ర మంత్రి గిరీష్ మహాజన్ కూడా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధ నాయకుడని, ఆయన పనితీరు దేశానికి గర్వకారణమని వారు కొనియాడారు. ఈ ఘనత సాధించినందుకు ప్రధాని మోదీకి దేశం తరపున అభినందనలు తెలిపారు.

# అసెంబ్లీని నడపలేక క్రీడాపోటీల ఎత్తుగడ : కేటీఆర్

**హైదరాబాద్,మార్చి 26 ,ప్రజావినికిడి,**
ప్రభుత్వం సభను నడపలేక క్రీడా పోటీల ఎత్తుగడ వేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన పిచ్చాపాటిగా మాట్లాడుతూ, సభలో కీలకమైన అంశాలపై చర్చను పక్కన పెట్టేందుకు ప్రభుత్వం ఆటల పోటీలకు తెరతీస్తోందని విమర్శించారు. ఇరిగేషన్ వంటి కీలక పద్దులపై చర్చలు
కొనసాగుతుండగా ఆటల పోటీలు ఎందుకని ప్రశ్నించారు.ఇదే అంశాన్ని తాను అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లానని, కానీ ఆయన వద్ద సమాధానం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రజాసమస్యలపై బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కీలకమైన అంశాలపై చర్చలు జరగాల్సిన సమయంలో ప్రజాప్రతినిధులు మైదానాలలో ఆటలు ఆడుతుంటే ప్రజలు ఏమనుకుంటారని ప్రశ్నించారు. ఈ నెల 28, 29 తేదీల్లో ప్రభుత్వం క్రీడాపోటీలను నిర్వహించాలని నిర్ణయించిందని, కీలక అంశాలపై చర్చ సమయంలో ఇది సరికాదని అభిప్రాయపడ్డారు.అసెంబ్లీ సమావేశాలను ఆటలపోటీల వంటి కార్యక్రమాల పేరుతో వృథా చేయడమేమిటని ఆవేదన వ్యక్తం చేశారు. పద్దులపై చర్చకు సమయం కేటాయించకుండా సభా సమయాన్ని క్రీడలకు కేటాయించడం అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు.

# స్పీకర్ ట్రైబ్యునల్, ఇద్దరు ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు నోటీసులు

**మొదటిపేజీ తరువాయి**
అనర్హత ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, సంజయ్ కుమార్‌కు కూడా నోటీసులు జారీ చేసింది.పార్టీ మారిన ఇద్దరు ఎమ్మెల్యేలపై సభాపతి ట్రైబ్యునల్ చర్యలు తీసుకోలేదని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వారు బీఆర్ఎస్ నుంచి గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ లోకి మారారని కోర్టుకు తెలిపారు.అయినప్పటికీ స్పీకర్ చర్యలు తీసుకోలేదని అన్నారు. స్పీకర్ ట్రైబ్యునల్ నిర్ణయాన్ని రద్దు చేయాలని కోరారు. అలాగే పార్టీ మారిన ఆ ఇద్దరు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఏప్రిల్ 16వ తేదీకి వాయిదా వేసింది.

# సర్కారీ బడుల్లో ఇక చేపల కూర..
## రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

**హైదరాబాద్,మార్చి 26 ,ప్రజావినికిడి,**
తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఒక తీపి కబురు అందించింది. ఇప్పటికే మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా సన్నబియ్యంతో పాటు పౌష్టికాహారం అందిస్తుండగా, ఇకపై ఆ మెనూలో చేపల కూరను కూడా చేర్చనున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అసెంబ్లీలో వెల్లడించారు.సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ ఈ ప్రకటన చేశారు. విద్యార్థులకు మరింత నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. "మధ్యాహ్న భోజన పథకంలో చేపల కూరను అందిస్తాం. ఈ అంశంపై ఇప్పటికే కేబినెట్‌లో చర్చించాం" అని ఆయన వివరించారు.పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని, వారి కోసం ప్రత్యేకంగా 'తిలాపియా' అనే జాతి చేపలను పెంచనున్నట్లు మంత్రి తెలిపారు. "ఈ చేపకు మధ్యలో ఒక్కటే వెన్నుముల్లు ఉంటుంది. కాబట్టి పిల్లలు ఎలాంటి ఇబ్బంది లేకుండా తినవచ్చు. వీటిని ప్రత్యేకంగా పెంచి విద్యార్థులకు అందిస్తాం" అని శ్రీహరి పేర్కొన్నారు. రాష్ట్రంలో బలమైన పశుసంపద ఉందని, గుడ్ల ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని ఆయన గుర్తుచేశారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడంతో పాటు, గ్రామస్థాయిలో క్రీడలను బలోపేతం చేసేందుకు కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని మంత్రి తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 27 మార్చి 2026

## శ్రీరామనవమి వేడుకలకు రూ. 50 విరాళం అందజేసిన కాంగ్రెస్ పార్టీ డీసీసీ ప్రధాన కార్యదర్శి హర్షలత..


విరాళం అందజేస్తున్న హర్షలత..

**ప్రజావినికిడి,(కొత్తపేట):** మహేశ్వరం నియోజకవర్గ ఎన్టీఆర్ నగర్ శ్రీ అభయ అంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం నిర్వహించి శ్రీరామనవమి వేడుకలకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తమలపాకుల హర్షలత గురువారం దేవాలయ కమిటి సభ్యులకు రూ.50 విరాళం అందజేశారు.ఈ సందర్భంగా హర్షలత మాట్లాడుతూ, శ్రీరామ నవమి పర్వదినం మనందరకీ ఎంతో పవిత్రమైనది. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ ఉత్సవాలకు నావంతుగా చిన్న సహకారం అందించడం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని అన్నారు.దైవ కార్యల్లో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నానని ఆమె తెలిపారు. భక్తులందరూ ఈ వేడుకలను సుఖ శాంతులతో,భక్తి పూర్వకంగా జరుపుకోవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా దేవాలయ కిమటి ప్రతినిధులు హర్షలతకు కృతజ్ఞతలు తెలియజేవారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవాలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.ద

## సాయిబాబా విగ్రహ ప్రతిష్ట చేసి 22 సంవత్సరాలు అన్న వితరణ చేసిన బ్యాంక్ ఆఫ్ జిరాక్స్ ఓనర్ జనార్దన్ రెడ్డి




**ప్రజావినికిడి, (తార్నాక):**తార్నాక చౌరస్తాలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.అక్కడి గణపతి ఆలయంలో సాయిబాబా విగ్రహ ప్రతిష్టకు 22 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బ్యాంక్ ఆఫ్ జిరాక్స్ ఓనర్ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఉదయం నుంచే ఆలయంలో భక్తుల రద్దీ కనిపించింది. సాయిబాబాకు మాజీ కార్పొరేటర్ ఎం ఆర్ శ్రీనివాసరావు భక్తులతో పాటు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ, సాయిబాబా విగ్రహ ప్రతిష్ట జరిగిన రోజున ప్రతి సంవత్సరం ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని తెలిపారు. భక్తుల సహకారంతో కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానికులు, భక్తులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని భక్తిశ్రద్ధలతో సేవ కార్యక్రమాల్లో భాగమయ్యారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శాంతి సమావేశం







**ప్రజావినికిడి,(హైదరాబాద్):** ఎన్ఎఫ్ఐ డబ్ల్యు తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ నెల 29న అఖిల పక్షశీ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో యుద్ధం వద్దు శాంతి కావాలి. అన్న డిమాండ్ తో చార్మినార్ నుండి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వరకు నిర్వహించే ర్యాలీ లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిస్తూ రాజ్ బహుదూర్ గౌర్ హాల్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశం లో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, ఉపాధ్యక్షురాలు ఎస్.ఛాయా దేవి శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమపావని, సహాయ కార్యదర్శి ఎండి ఫైమీద,ాశీష జాతీయ కన్వినర్ సంధ్య, రాష్ట్ర కార్యదర్శి అనసూర్య, ఏఐఎస్ఎఫ్,ఏ ఐ వైఎఫ్,నాయకులు పాల్గొన్నారు.

## కర్మంఘాట్ హనుమాన్ దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం కు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** శ్రీరామనవమి సందర్భంగా కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో నిర్వహించనున్న సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరుకావలసిందిగా, దేవాలయంలో సంప్రదాయంగా కొనసాగుతున్న ఆనవాయితీ ప్రకారం స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తలంబ్రాలు,పట్టు వస్త్రాలు సమర్పించే కార్యక్రమంలో భాగంగా దేవాలయ ఈవో శ్రీమతి లావణ్య అధికారిక ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయం మాజీ ధర్మకర్త ఛాతిరి మధు సాగర్ పాల్గొన్నారు.వేద పండితులు చంద్రకాంత్ శర్మ ,ముత్యాల శర్మ వేద ఆశీర్వచనాలు అందజేశారు.

## ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా దాడిని ఖండించాలి




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** మొదట,రెండో ప్రపంచ యుద్ధాల తరవాత మరో యుద్ధం రావొద్దని, అందుకోసం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహిళామణులు ఐక్యంగా ముందుకు సాగాలని తెలంగాణ శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కన్వీనర్ పి.ప్రేమ్ పావని అన్నారు.మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత మతాల మధ్య ఘర్షణలు అధికమయ్యాయని తెలిపారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ ఈ నెల 29న చార్మినార్ నుండి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వరకు జరిగే ప్రజాస్వామ్య రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ర్యాలీ కు సంఘీభావంగా హైదరాబాద్, హిమాయతనగర్, మఖ్దూమ్ రాజ్ బహదూర్ హాల్ లో గురువారం భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో "యుద్ధం వద్దు" అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.ఛాయాదేవి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ప్రేమ్ పావని మాట్లాడుతూ, యుద్ధం కారణంగా చిన్న, మధ్య తరగతి ప్రజలు ఉపాధి కోల్పోయి ఇంటికే పరిమితిమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. 'యుద్ధం వద్దు.. శాంతి ముద్దు'అనే సందేశాన్ని అందించారు. నేదునూరి జ్యోతి మాట్లాడుతూ, ఇరాన్,ఇజ్రాయిల్ యుద్ధం సెగ ఇండియాలోని ప్రతి ఇంటి వంటింటి దాకా తాకిందని, నిత్యావసర ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని,ఇకనైనా యుద్ధం ఆపేలా ప్రపంచ దేశాలు చర్యలు చేపట్టాలని కోరారు. ఎస్.ఛాయా దేవి మాట్లాడుతూ, పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా భారతదేశంలో గ్యాస్,పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడి,తీవ్ర ఆర్థిక సంక్షోభం నెలకొందన్నారు. సమావేశంలో ఫైమీదా,జ్యోతి శ్రీమాన్,బి.స్టాలిన్, ఏ.ఐ.ఎస్.ఎఫ్ నేతలు ఉదయ్ కుమార్, రెహమాన్, మనోజ్,ఫహీమ్, కళ్యాణ్,జోసెఫ్, శ్రీకాంత్,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..

### ఎమ్మెల్సీ కార్యాలయంలో లబ్ధిదారులకు స్థానిక నాయకుల చేత చెక్కులు పంపిణి..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో మంజూరైన సియంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.షాద్ నగర్ మున్సిపాలిటీ లోని పి.ప్రవీణ్ కుమార్,కమ్మరి సతీష్ చారి,సికిందర్,అనితా దేవి,అలాగే భవఅండ్ల వార్షిక,గంజి సాయి అభిరామ్,కోగూరు కౌసల్యాదేవి,భాను శర్మ,మునగపాటి ప్రేమ్ కుమార్, మహమ్మద్ అలీముద్దీన్,అబ్దుల్ కరీం,ఫరూక్ నగర్ మండలం లోని బురుగుల గ్రామానికి చెందిన పాత్లవత్ చందర్, కేతావత్ జ్యోతి మరియు సి.మాధవి, మొగలిగిద్ద గ్రామానికి చెందిన బండి పెంటయ్య, అల్లాడ కృష్ణయ్య, అమీనాబి అదేవిదంగా ఎం.సత్యానందం, పులిచెర్లకుంట తండా కి చెందిన కొర్ర దశరథ్, కొండన్నగూడ గ్రామానికి చెందిన ఆర్ల దేవేందర్, మధురాపూర్ గ్రామానికి చెందిన నక్కల శేఖర్, పిట్టల గడ్డ తండా కి చెందిన కొడవత్ శివకుమార్, సోలిపూర్ గ్రామానికి చెందిన పి.నారాయణ, కొంగ గూడ గ్రామానికి చెందిన అంగోత్ కిషన్, చిలకమర్రి గ్రామానికి చెందిన గడ్డం మల్లేష్ యాదవ్,విట్యాల గ్రామానికి చెందిన గడియ రమేష్,అలాగే చల్క చిలకమర్రి గ్రామానికి చెందిన కుమ్మరి సత్యనారాయణ తదితరులకు మంజూరైన 8,98,000 విలువగల చెక్కులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి షాద్ నగర్ ఎమ్మెల్సీ కార్యాలయంలో స్థానిక ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులచేతుల మీదుగా లబ్ధిదారులకు అందింపజేశారు.ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ మాజీ వైస్ ఎంపీపీ హరికృష్ణ గౌడ్,కౌన్సిలర్ అనిత రఘునాథ్ యాదవ్,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,వీర్లపల్లి సర్పంచ్ పాండు,కందివనం సర్పంచ్ అమృనాయక్,మెల్లగూడ సర్పంచ్ మంగ రవి నాయక్,శేరిగుడ మాజీ సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి,మధురాపూర్ మాజీ సర్పంచ్ రంగయ్య గౌడ్,మొగిలిగిద్ద మాజీ ఎంపిటిసి రాధాకృష్ణ,విఠ్యల మాజీ సర్పంచ్ చంద్రశేఖర్,పెద్ద చిలకమర్రి సర్పంచ్ శ్రీశైలం,కాంటెస్టెడ్ కౌన్సిలర్ రాజెందర్ సింగ్,ప్రముఖ వేదపండితులు భానుశర్మ, పులిచర్ల కుంట తండా ఉపసర్పంచ్ గణేష్,కొండనగూడ ఉపసర్పంచ్ అంజయ్య గౌడ్,సోలిపూర్ మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్,విలేజ్ ప్రెసిడెంట్ రమేష్ యాదవ్,బి ఆర్ఎస్ నాయకులు శేరి శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్ గౌడ్, మేకల రాజు,రాజు యాదవ్,శంకరయ్య గౌడ్,రమేష్ ముదిరాజ్,నరేష్,పాండు నాయక్,అన్వారీ రాజు,వెంకట్ రెడ్డి మల్లేష్ బాలకృష్ణ నాగరాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో

# ఇంటిగ్రేటెడ్ భూభారతి

మొదటిపేజీ తరువాయి

( ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజిమెంట్ సిస్టమ్) ను ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , ఎన్ఐసి అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచన మేరకు తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా భూపరిపాలన సేవలను మరింత వేగవంతంగా అందించడానికి రెవెన్యూ. స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ , సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ భూభారతి పోర్టల్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి భూలావాదేవీ వివరాలు కనిపించేలా పారదర్శకంగా ఈ పోర్టల్‌ను రూపొందించినట్లు వెల్లడించారు. ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలాల్లో వచ్చేనెల 2వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ పైలట్ మండలాల్లో మెరిట్– డీమెరిట్ లను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అవసరమైన మార్పులు చేర్పులు చేసి రెండవ దశలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అలాగే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపి భూభారతి పోర్టల్‌ను కూడా తీసుకురావడం జరిగిందన్నారు. భూభారతి చట్టంలో పేర్కొన్నవిధంగా వ్?వసాయ



భూములకు సంబంధించి క్రయ విక్రయదారులకు ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాపును జతపరచే నిబంధనను ఈ ఐదు మండలాల్లో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.తద్వారా రాష్ట్రంలో భూవివాదాలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతి సర్వే నెంబరుకు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్‌ను కూడా ఇస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా నక్షాలేని ఐదు గ్రామాల్లో రీసర్వే నిర్వహించి భూధార్ నెంబర్‌ను కేటాయించడం జరిగిందన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నాకూడా ప్రజా కోణంలోనే ఉంటుందన్నారు. ఒక క్లిక్ తో రైతులకు సంబంధించిన భూముల పూర్తి సమాచారం లభించేలా చాలా సులువుగా, సులభతరంగా ఉండేలా ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను రూపొందించామని ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయిన వెంటనే కావలసిన సమాచారం లభిస్తుందన్నారు. అదేవిధంగా ఈ పోర్టల్‌లో ప్రధానంగా సమాచారం సేవలు, సర్వే సేవలు, కరెక్షన్ సేవలు, అప్పీల్ సేవలు, రిజిస్ట్రేషన్ సేవలతోపాటు సిటిజన్ డాష్ బోర్డు సేవలకు సంబంధించి మైల్యాండ్ పోర్ట్‌ఫోలియో, నాలా ఆర్డర్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ వివరాలు, ఫీడ్‌బ్యాక్, సంబంధిత అధికారుల వివరాలు, ఆర్వోఆర్, భూధార్ నెంబర్, దరఖాస్తు వివరాలు, మ్యూటేషన్, ఈసీ, మార్కెట్ విలువ, విలేజ్ మ్యాప్, ప్రతి సర్వేనెంబర్‌కు మ్యాప్, ఆర్వోఆర్, గ్రామాల నక్షా, పాస్ బుక్ కరెక్షన్, వంటి పూర్తి సమాచారం, సేవలు లభించేలా మూడు విభాగాలను అనుసంధానం చేస్తూ భూభారతి పోర్టల్ ను పూర్తి స్థాయిలో ప్రజలకు చేరువ చేయబోతున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్, ఇతర భూసేవలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నప్పటి నుంచి ఆ ప్రక్రియ పూర్తయ్యేవరకు ప్రతి స్టేజ్ లో దాని వివరాలను తెలియజేస్తూ ఎస్.ఎమ్.ఎస్ ద్వారా ఖాతాదారునికి సమాచారం కూడా అందుతుందన్నారు. ధరణి పోర్టల్‌లో 36 మాడ్యూల్స్ ఉండగా భూభారతి పోర్టల్‌లో ఒకే ఛాప్టర్ కింద తీసుకువచ్చామన్నారు.

ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎన్ఐసి అధికారులు పాల్గొన్నారు.

## సిఎంతో సామాజిక కార్యకర్త నిఖిల్ డే బృందం భేటీ



**హైదరాబాద్లో,మార్చి 26 ,ప్రజావినికిడి,:**తెలంగాణ శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని ప్రముఖ సామాజిక కార్యకర్త నిఖిల్ డే బృందం కలిసింది. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను నిఖిల్ డే ప్రశంసించారు. ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో చేపడుతున్న ప్రజా వాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయికి తీసుకెళ్ళేందుకు ఈ భేటీలో సమాలోచనలు జరిగాయి. అందుకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.

రాజస్థాన్ ప్రభుత్వం చేపడుతున్న జన్ సూచన పోర్టల్ తరహాలో తెలంగాణ లోనూ 'ప్రజా సూచన పోర్టల్ ' ఏర్పాటు చేయాలని చర్చ జరిగింది. వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపడుతున్న అన్ని పథకాలకు సంబంధించిన వివరాలను ఒకే చోటఈ పోర్టల్ లో అందుబాటులో ఉంచుతారు. ఐటీ శాఖ ద్వారా ఈ పోర్టల్ ను అభివృద్ధి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## నూతనంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ బాధ్యతలు చేపట్టిన శివ ప్రతాప్ శుక్లాని మర్యాదపూర్వకంగా కలిసిన చొప్పవరపు పవన్ కుమార్ గుప్తా



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**రాజ్ భవన్ లో నూతనంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ బాధ్యతలు చేపట్టినటువంటి శివ ప్రతాప్ శుక్లాని నమో మిషన్ వందే గోమాతరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చొప్పవరపు పవన్ కుమార్ గుప్తా మర్యాదపూర్వకంగాకలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మిషన్ వ్యవస్థాపకులు వీర ముదిరాజ్ ఆచార్య సూచన మేరకు నమో మిషన్ వందే గోమాతరం తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలు గవర్నర్ కి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దలు సుబ్రహ్మణ్యం శర్మ (మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ మనవడు) వీరేశం చారి, అభిలాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపూర్ లో శ్రీ హనుమాన్ దేవాలయ నూతన కమిటి ఎన్నిక



**బస్వాపూర్ మార్చి,26 (ప్రజా వినికిడి):**
బస్వాపూర్ గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయానికి నూతన కమిటీ ఏర్పాటు చేయబడినది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా..

దేవాలయ అభివృద్ధి,పూజా కార్యక్రమాలు అదేవిదంగా సేవా కార్యక్రమాలను మరింత భక్తి శ్రద్ధల తో నిర్వహించుటకు ఈ కమిటీ కృషి అభివృద్ధి చేయబడుతుందని కమిటీసభ్యులు తెలిపారు.

**నూతన కమిటీ సభ్యుల హోదాలు..**

గౌరవఅధ్యక్షులు:- బానోతు లింగం నాయక్.
అధ్యక్షులు:- తుపాకుల రవి,ఉపాధ్యక్షులు:- వరుకొలు గణేష్.ఉపాధ్యక్షులు:- పుల్లూరి నవీన్ చారి.ప్రధాన కార్యదర్శి:- తాటిపాముల తిరుపతి.
సహాయ కార్యదర్శి: వరుకొలు సంతోష్, కోశాధికారి:- తాటిపాముల సాంబయ్య, గౌరవ సలహాదారులు:- తాటిపాముల శ్రీనివాస్ (గీతాంజలి)కొక్కుల సురేష్,పాలెం శ్రీనివాస్,సానది సింగరయ్య,తడిసిన రవీందర్ రెడ్డి,తడిసిన శ్రీధర్ రెడ్డి, కొక్కుల రమేష్, సుదగోని యాదగిరి,
బైరి రాజు,కనగండ్ల శంకర్,కుర్ర మల్లయ్య,
తడిసిన అమరేందర్ రెడ్డి,దఊగ శ్రీనివాస్.
గ్రామ ప్రజలందరు సహకరించి దేవాలయ కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నాము అని అన్నారు.

## నిమ్స్‌లో చికిత్స పొందుతున్న గద్దర్ భార్య విమల పరామర్శించిన భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్లో,మార్చి 26 ,ప్రజావినికిడి,**
దివంగత ప్రజా గాయకుడు గద్దర్ సతీమణి విమల నిమ్స్ లో గాల్ బ్లాడర్ సమస్యతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. మూడు రోజుల క్రితం నిమ్స్ లో చేరిన విమల గారికి నేడు సర్జరీ జరగనుంది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ లు కొద్దిసేపటి క్రితం నిమ్స్ లో డైరెక్టర్ బీరప్పను కలిసి విమల కు అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. విమల వెంట కుమారుడు సూర్యం కుటుంబ సభ్యులు ఉన్నారు.



## మహ్మద్ యాసిన్ ఆధ్వర్యంలో ఓటర్ డేటా కార్యక్రమం



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్తపేట డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ నందు డివిజన్ బి.ఆర్.ఎస్.పార్టీ జనరల్ సెక్రటరీ మహ్మద్ యాసిన్ ఆధ్వర్యంలో ఓటర్ డేటా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరుగుతుంది.ఇంటి ఇంటికి,గల్లీగల్లికి వెళ్లి ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.ప్రజల నుంచి భారీ స్పందన రావడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి,డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్ పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ,ఈ ఓటరు నమోదు కార్యక్రమంలో ప్రజల నుండి భారీ స్పందన రావడం జరుగుతుంది అని తెలిపారు.ప్రజలు మళ్ళీ భారస ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారు. అని అన్నారు.ఉదయ్ గౌడ్,మహేష్ రెడ్డి,విశ్వేశ్వరరావు,మామిడి రామచందర్,దీప్ లాల్,జోగునాగేష్,బట్టు అంజయ్య,ఇటికల యాదగిరి,మల్లెపాక యాదగిరి,పాషాబాయ్,రఫిక్ బాయ్,రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు గురువారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దానిలో భాగంగా పలు సమస్యలు వారి దృష్టికి తీసుకువచ్చారు.
కమలానగర్ రోడ్ నం.5 నందు, ఐఎసిఈ ఇన్‌స్టిట్యూట్ వద్ద జరుగుతున్న వర్షపు నీటి అవుట్‌లెట్ విస్తరణ పనుల సమయంలో కమలానగర్ ప్రాంతంలోని అనధికార డ్రైనేజ్,ఎలక్ట్రికల్ అదేవిదంగా నీటి కనెక్షన్లు కలపబడిన విషయం గుర్తించబడింది అని తెలిపారు.ఈ విషయాన్ని మేము ఇప్పటికే సంబంధిత అధికారులైన జీ.హెచ్.ఎం.సీ, వాటర్ వర్క్స్ అలాగే ఎలక్ట్రికల్ శాఖలకు తెలియజేశాము అని తెలిపారు.వారు అట్టి స్థలాన్ని సందర్శించి సమస్యను



పరిశీలించామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదు.దీనితో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. అందువల్ల,ఈ సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు మరియు పనులను వేగవంతం చేయాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాము అని తెలిపారు.అదేవిధంగా కమలానగర్ రోడ్ నం.5 ద్వారా ప్రయాణించే ప్రజలకు,ముఖ్యంగా శ్రీసాయి గార్డెన్స్‌కు వెళ్ళే మార్గంలో సురక్షితంగా రాకపోకలు కల్పించవలసిందిగా కోరారు.అలాగే చైతన్యపూరి మెట్రోస్టేషన్ దగ్గర రాత్రిపూట ట్రాన్స్ జెండర్స్ వల్ల ఇంటికి రావడానికి మహిళలు,వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు.కావున ఒక పరిష్కారం చూడాలని కోరారు.అనంతరం సుధీర్ రెడ్డిమాట్లాడుతూ, అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం మీ యొక్క కాలనీ నందు అధికారులచే పర్యటించి సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే ట్రాన్స్ జెండర్స్ విషయంలో డిసిపి తో మాట్లాడి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గడ్డిఆన్నారం డివిజన్ మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, నర్సింహా రావు,ఆనంద్, ప్రకాష్, గోపాల్,శ్రీనివాస్, ప్రభాకర్ చారి తదితరులు పాల్గొన్నారు.






# పవన్ కల్యాణ్‌ను కలిసిన యంగ్ బైకర్ తాప్సీ ఉపాధ్యాయ...





**అమరావత్లి,మార్చి 26 ,ప్రజావినికిడి,**
దేశవ్యాప్తంగా ప్రజారోగ్యంపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఒంటరిగా బైక్‌పై యాత్ర చేస్తున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన యువతి తాప్సీ ఉపాధ్యాయను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. "ఒబేసిటీ ముక్త్ భారత్ – మిషన్ హెల్తీ భారత్" యాత్రలో భాగంగా ఆమె గురువారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్ కల్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన యాత్ర వివరాలను తాప్సీ పవన్‌కు వివరించారు. ఆరోగ్యంపై ప్రజల్లో చైతన్యం నింపేందుకు మార్చి 9న మీరట్‌లో ఈ సోలో బైక్ యాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. బుల్లెట్‌పై ఒంటరిగా ప్రయాణిస్తూ ఇప్పటివరకు సుమారు 17,400 కిలోమీటర్లు పూర్తి చేశానని, 16 రాష్ట్రాల్లోని 500కు పైగా విద్యాసంస్థల్లో అవగాహన సదస్సులు నిర్వహించానని చెప్పారు. మిగిలిన 12 రాష్ట్రాల్లో కూడా తన యాత్రను కొనసాగిస్తానని ఆమె పేర్కొన్నారు.
తాప్సీ ఉపాధ్యాయ సాహసోపేతమైన సంకల్పాన్ని పవన్ కల్యాణ్ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆమెను సత్కరించి, యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. దేశ ప్రజల ఆరోగ్యం కోసం ఆమె చేస్తున్న కృషి ఎంతో మంది యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఆయన అభిలషించారు. 23 ఏళ్ల తాప్సీ చేపట్టిన ఈ మిషన్ గొప్పదని కొనియాడారు.


## సీఎంపై వ్యాఖ్యలు: జోగి రమేశ్‌కు పోలీసుల నోటీసులు

**అమరావత్లి,మార్చి 26 ,ప్రజావినికిడి,**
వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో బాపట్ల జిల్లా భట్టిప్రోలు పోలీస్ స్టేషన్‌లో పోలీసులు కేసు నమోదు చేయడం తెలిసిందే. ఈ మేరకు ఆయనకు నోటీసులు జారీ చేసి, వారం రోజుల్లోగా విచారణకు హాజరు కావాలని ఆదేశించారు.
వివరాల్లోకి వెళితే, ఫిబ్రవరి 2వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి జోగి రమేశ్ చేసిన వ్యాఖ్యలపై ఈ కేసు నమోదైంది. ఈ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన భట్టిప్రోలు పోలీసులు, తాజాగా విచారణ ప్రక్రియను వేగవంతం చేశారు. ఇందులో భాగంగానే ఆయనకు నోటీసులు పంపారు.కాగా, జోగి రమేశ్‌పై గత నెలలో కూడా మరో కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించడం, జన సమూహాన్ని ప్రోత్సహించడం వంటి ఆరోపణలపై సెక్షన్ 30 యాక్ట్ కింద ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఎపిలో పెరుగుతున్న ఎండలు

## పలు జిల్లాల్లో వడ గాలులు వీచే ప్రమాదం

**అమరావత్లి,మార్చి 26 ,ప్రజావినికిడి,**
దేశ వ్యాప్తంగా ఎండలు దంచి కొడుతున్నాయి. పలు రాష్ట్రాల్లో 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఇక, ఆంధ్రప్రదేశ్‌లోనూ రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతూ పోతున్నాయి. మధ్యాహ్నం వేళల్లో వడగాడ్పులు వీస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో రెండు రోజుల పాటు వడగాడ్పులు వీస్తాయని తెలిపింది. శుక్రవారంపార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాలు, పోలవరం జిల్లా చింతూరు..కూనవరం, వరరామచంద్రాపురం, కాకినాడ జిల్లా జగ్గంపేట, తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ, ఎన్టీఆర్ జిల్లా జీ.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లో తీవ్ర వడగాల్పులు (09) ప్రభావం చూపే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. శుక్రవారం విజయనగరం జిల్లాలో 4 మండలాలు, పార్వతీపురం మన్యం జిల్లాలో 3 మండలాలు, పోలవరం జిల్లాలోని 3 మండలాలు, కాకినాడ జిల్లాలో ఒక మండలం, తూర్పుగోదావరిలో 2 మండలాలు, ఏలూరులో 4 మండలాలు, కృష్ణాలో 2 మండలాలు, ఎన్టీఆర్‌లో 7 మండలాలు, గుంటూరులో ఒక మండలం, పల్నాడు జిల్లాలోని 5 మండలాల్లో వడగాడ్పుల ప్రభావం ఉంటుందని వెల్లడించారు. నివారం 90 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందన్నారు. నేడు కడప జిల్లాలోని కమలాపురంలో 40.7 డిగ్రీలు.. అనంతపురం జిల్లాలోని తెరన్నపల్లిలో 40.6 డిగ్రీలు, కృష్ణా జిల్లాలోని పెద్దపారుపూడిలో 40.5 డిగ్రీలు, నంద్యాల జిల్లాలోని కొత్తప్లలెలో 40.4 డిగ్రీలు, కర్నూలు జిల్లాలోని బస్తిపాడులో 40.3 డిగ్రీల చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. ప్రజలు ఎండదెబ్బ తగలకుండా టోపీ, గొడుగు, టవల్, కాటన్ దుస్తులు ఉపయోగించాలని సూచించారు. వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. చెవుల్లోకి వేడి గాలి వెళ్లకుండా జాగ్రత్త పడాలని హెచ్చరించారు.



# శాసనసభ్యులకు క్రీడా పోటీలు

## 28 29 తేదీల్లో రెండ్రోజుల పాటు నిర్వహణ


## మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరి వెల్లడి

**హైదరాబాద్ల్,మార్చి 26 ,ప్రజావినికిడి,:** రాష్ట్రంలో విద్యార్థులు యువకులు అన్ని వర్గాలకు క్రీడల ప్రాముఖ్యత తెలియజేసే విధంగా శాసన సభ్యుల క్రీడోత్సవాలు నిర్వహించబోతున్నామని రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి లు తెలిపారు. ఈనెల 28 29 తేదీల్లో జరగబోయే శాసనసభ్యులు శాసనమండలి సభ్యుల క్రీడా పోటీలు మొదటి ఎడిషన్ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 నిర్వహణ సన్నాహక సమావేశం అసెంబ్లీలోని కమిటీ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనునిత్యం రాజకీయాల్లో బిజీ ఉండే శాసన సభ్యులు శాసనమండలి సభ్యులకు ఈ క్రీడా పోటీలు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇవ్వడమే కాకుండా రాష్ట్ర ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని క్రీడల పట్ల అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించబోతున్నామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పోటీలు మొట్టమొదటి సారిగా నిర్వహించబోతున్నామని, పార్టీలబేధ భావాలు పక్కనపెట్టి శాసనసభ్యులు అందరూ ఈ క్రీడల్లో పాల్గొన్న పోతున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి వయసుల వారికి క్రీడల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.ఇందుకోసం శాసనసభ సచివాలయము తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మరియు రాష్ట్ర సాంస్కృతిక శాఖ తోపాటు వివిధ శాఖల సమన్వయంతో శాసనసభ్యులకు వివిధ క్రీడాంశాల్లో పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో శాసనమండలి విప్ అద్దంకి దయాకర్ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ యశస్విని రెడ్డి , పాల్వాయి హరీష్ రావు, శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ రావు భాను ప్రసాద్ రావు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి శాసనమండలి కార్యదర్శి నరసింహచార్యులు శాసనసభ కార్యదర్శి ఆర్ తిరుపతి వివిధ క్రీడా వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటి ఎడిషన్ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 ప్రారంభ వేడుకలు ఎల్బీ స్టేడియంలో 28వ తేదీ మధ్యాహ్నం మూడున్నర గంటలకు ప్రారంభమవుతాయని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తోపాటు ఉభయ సభల వివిధ పక్ష నేతలు విప్ లు అన్ని పార్టీల శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.

# భార్యాభర్తలుగా నాటకాలు

## దొంగతనాలు చేసేందుకు జట్టుకట్టిన నేపాలీలు -జూబ్లీహిల్స్ దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

**హైదరాబాద్ల్,మార్చి 26 ,ప్రజావినికిడి,:**
హైదరాబాద్‌లో సంపన్నుల ఇళ్లను టార్గెట్ చేసుకుని దోపిడీ చేస్తున్న నేపాలీ గ్యాంగ్ ఆట కట్టించారు పోలీసులు. ఇటీవల జూబ్లీహిల్స్‌లోని ఓ ఇంట్లో పని మనుషుల్లా నటించి.. ఆ ఇంటికే స్కెచ్ వేసి దాదాపు 2 కోట్ల రూపాయలకు పైగా సొత్తు దోచుకు వెళ్లిన గ్యాంగ్‌ను పట్టుకున్నారు. వారి పేర్లు మహేష్ షాహీ, అప్సర. నిజానికి ఇద్దరికీ సంబంధం లేదు. కానీ.. నేపాల్ నుంచి హైదరాబాద్‌లో అడుగు పెట్టిన ఈ జంట.. చోరీలకు స్కెచ్చేశారు. అందుకోసం తాము భార్యభర్తలం అంటూ నాటకం మొదలు పెట్టారు. సంపన్నుల ఇళ్లను టార్గెట్ చేశారు. అక్కడ పని మనుషులుగా చేరేందుకు ప్రయత్నించారు. చివరకు జూబ్లీహిల్స్ రోడ్ నెం 25లోని ఓబుల్‌రెడ్డి స్కూల్ సమీపంలోని ప్లాట్ నెంబర్ 305లో పింగళి అనిరుధ్‌రెడ్డి, దీపికారెడ్డి దంపతుల ఇంట్లో వారికి ఉద్యోగం దొరికింది. ఇక అక్కడి నుంచి తమ స్కెచ్ అమలు చేసేందుకు ఎదురు చూశారు మహేష్ అండ్ అప్సర. ఇంటి యజమానులు ఎప్పుడెప్పుడు బయటకు వెళ్తుంటారు? ఎప్పుడు తిరిగి వస్తుంటారు? ఇలా ఈ విషయాలపై రెక్కీ నిర్వహించారు. మరోవైపు అనిరుధ్ రెడ్డి, దీపికా రెడ్డి దంపతులు ఊటీ, కూర్గ్ తదితర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటారు. ఈ క్రమంలో మార్చి 5న వారిద్దరూ ఇంటికి తాళం వేసి వ్యాపారం పనిమీద ఊటీ వెళ్లారు. ఆ ఇంట్లో 45రోజుల క్రితం భార్యాభర్తమంటూ తోటమాలీగా పనిలో చేరిన మహేష్ షాహీ అలియాస్ ప్రకాష్, అప్సర అలియాస్ మాయ.. మరో ముగ్గురు నేపాలీ గ్యాంగ్ సభ్యుల సహకారంతో మార్చి 13న అర్ధరాత్రి తర్వాత కట్టర్స్, రాడ్స్‌తో ఇంట్లోకి ప్రవేశించారు. బెడ్‌రూమ్‌లోని అల్మారాలను పగలగొట్టి సుమారు రూ.2కోట్ల విలువైన డైమండ్ నెక్లెస్‌లు, రాడో వాచ్‌లు, బంగారు, వెండి ఆభరణాలు దొంగిలించారు. ఈ ఘటనలో నిందితులను పట్టుకునేందుకు జూబ్లీహిల్స్ క్రైం పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్ పోలీసుల ప్రత్యేక బృందాలు దేశంలోని పలు నగరాలతో పాటు నేపాల్ సరిహద్దుల్లో మొహరించారు. కాగా చోరీ సొత్తును తలా కొంత పంచుకున్న నిందితులు ఢిల్లీతో పాటు ఇతర నగరాలకు పారిపోయారు. మహేష్ షాహీ, అప్పర పోలీసుల కళ్లుగప్పి సరిహద్దు దాటారు. దాదాపు 10 రోజులు వారికోసం కాపుకాసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు నేపాల్ వెళ్లి నిందితులను పట్టుకున్నారు. స్థానిక కోర్టులో వారిని హాజరుపర్చిన అనంతరం విచారించగా చోరీ సొత్తులో కొంతభాగం తీసుకుని నరేష్ అనే వ్యక్తి ఢిల్లీకి వెళ్లాడని తేలడంతో అతడిని సైతం అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మహేష్ షాహీ, అప్సర ఇద్దరూ సహజీవనం చేస్తున్నారని.. చోరీ స్కెచ్‌లో భాగంగా భార్యాభర్తలుగా సంపన్నుల ఇంట్లో ప్రవేశిస్తుంటారని పోలీసుల విచారణలో తేలింది. కాగా చోరీలో పాల్గొన్న మరో ఇద్దరు నిందితుల కోసం పోలీసుల వేట కొనసాగుతోందని తెలుస్తోంది. చోరీ అయిన సొత్తులో కొంత రికవరీ అయినప్పటికీ ఎక్కువ సొత్తు ఇంకా లభ్యం కాకపోవడంతో నిందితులను పట్టుకునేందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.







# అమరావతే శాశ్వత రాజధాని

## ఏపీ క్యాబినెట్ సమావేశం తీర్మానం

**అమరావత్లి,మార్చి 26 ,ప్రజావినికిడి,**
ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పరిపాలన సంస్కరణలే లక్ష్యంగా సుదీర్ఘంగా చర్చించి అనేక అంశాలను ఆమోదించారు. అమరావతిని శాశ్వత రాజధానిగా సుస్థిరం చేసేలా అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడం, న్యాయవ్యవస్థను బలోపేతం చేస్తూ 96 కొత్త కోర్టులు, 1730 ఉద్యోగాలను సృష్టించడం, వడ్డెర సామాజిక వర్గానికి క్వారీల్లో రిజర్వేషన్లు, ఆస్తిపన్ను వడ్డీ మాఫీ వంటి సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరాలు వెల్లడించారు.



### అమరావతికే శాశ్వత రాజధాని హోదా!

అమరావతి రాజధాని విషయంలో భవిష్యత్తులో ఎలాంటి మార్పులకు ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని సెక్షన్ 5ను సవరించాలని కేంద్రాన్ని కోరుతూ రాష్ట్ర అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం చేయడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సవరణ ద్వారా సెక్షన్ 5(2)లో "ఎట్ అమరావతి" అనే పదాన్ని, అలాగే అమరావతి అంటే ఏపీసీఆర్‌డీఏ చట్టం కింద నోటిఫై చేసిన ప్రాంతం అని స్పష్టంగా చేర్చాలని ప్రతిపాదించారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో సృష్టించిన గందరగోళం పునరావృతం కాకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. రాజకీయ కక్ష సాధింపులతో రాజధానిని మార్చే దుశ్చర్యలకు పాల్పడకుండా, అమరావతిని శాశ్వత రాజధానిగా, ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పార్థసారథి వివరించారు.

### న్యాయవ్యవస్థ బలోపేతం దిశగా కీలక అడుగు

రాష్ట్రంలో పేరుకుపోయిన కేసుల భారాన్ని తగ్గించి, ప్రజలకు సత్వర న్యాయం అందించే లక్ష్యంతో న్యాయవ్యవస్థను బలోపేతం చేసేందుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. హైకోర్టు ప్రతిపాదన మేరకు రాష్ట్రవ్యాప్తంగా 96 కొత్త కోర్టులను (అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్, సివిల్ జడ్జ్ కోర్టులు) ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.
ఈ కోర్టుల నిర్వహణకు అవసరమైన 1,730 కొత్త పోస్టుల సృష్టికి కూడా ఆమోదం తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రతి 10 లక్షల జనాభాకు 50 మంది న్యాయమూర్తులు ఉండాలనే నిబంధన, ఐదేళ్లకు మించి కేసులు పెండింగ్‌లో ఉండకూడదనే ఆదేశాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. 2019లో ఒక్కో జడ్జిపై 963 కేసుల భారం ఉండగా, 2025 నాటికి అది 1,474 కేసులకు పెరిగిన విషయాన్ని ప్రభుత్వం ప్రస్తావించింది. ఈ 1,730 పోస్టులను త్వరలో విడుదల చేసే జాబ్ క్యాలెండర్‌లో చేర్చే అవకాశాలను పరిశీలించాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.



### వడ్డెరలకు చేయూత.. బీసీ వర్గాలకు ప్రోత్సాహం

బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం, వడ్డెర సామాజిక వర్గానికి ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు చారిత్రక నిర్ణయం తీసుకుంది. వడ్డెర సంఘాలకు క్వారీ లీజులను ప్రాధాన్యత ప్రాతిపదికన కేటాయించడంతో పాటు, ప్రీమియం, సీనరేజ్ ఫీజులో 50% రాయితీ ఇవ్వడానికి రూపొందించిన మార్గదర్శకాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు క్వారీల్లో 15 శాతం వారికి రిజర్వ్ చేయనున్నారు. అనాదిగా మట్టి, రాతి పనులపై ఆధారపడి జీవిస్తున్న వారి వృత్తిని ప్రోత్సహించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని, అవసరమైతే వారికి పరికరాల కొనుగోలుకు ఆర్థిక సహాయం అందించేలా కూడా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారని మంత్రి పేర్కొన్నారు.

### సాగునీటి ప్రాజెక్టులకు నిధులు.. కీలక అనుమతులు

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పూర్తిపై ప్రభుత్వం దృష్టి సారించింది. హెచ్ఎన్ఎస్-ఎస్ ప్రాజెక్టు ఫేజ్-1లో మిగిలిపోయిన పనులను పూర్తి చేయడానికి, పొంగనూరు బ్రాంచ్ కెనాల్ నిర్మాణంలో పెరిగిన అంచనా వ్యయానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కర్నూలు జిల్లాలోని గురు రాఘవేంద్ర ప్రాజెక్ట్ కింద 7 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ల నిర్వహణకు రూ.4.40 కోట్లు మంజూరు చేసింది.
పోలవరం నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం కోసం భూసేకరణలో భాగంగా భూమి ధరను ఎకరాకు రూ.4.20 లక్షలకు పెంచారు. దీనివల్ల రైతులకు ఎకరాకు రూ.12 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు పరిహారం అందనుంది. ఇందుకోసం రూ.565 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు.

### ఇంధన రంగంలో భారీ సంస్కరణలు, భూ కేటాయింపులు

ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధించే లక్ష్యంతో క్యాబినెట్ పలు నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో పైపుడ్ నేచరల్ గ్యాస్ (పీఎన్‌జీ) వినియోగాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించింది. దీపం పథకం కింద ఇచ్చే రూ.2,400 సబ్సిడీని పీఎన్‌జీ కనెక్షన్ తీసుకున్న వారికి కూడా డీబీటీ ద్వారా ఆరు వాయిదాల్లో అందించనున్నారు.
నంద్యాల జిల్లాలో విండ్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఎకోరియన్ ఎనర్జీ సంస్థకు ప్రభుత్వ భూములను లీజుకు కేటాయించారు. అలాగే కడప, కర్నూలు జిల్లాల్లో 1000 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ పార్కుల ఏర్పాటుకు భూ కేటాయింపులకు ఆమోదం తెలిపారు.

### ఆస్తిపన్ను వడ్డీ మాఫీ.. కోచింగ్ సెంటర్లపై నియంత్రణ

ప్రజలకు ఊరట కల్గిస్తూ పురపాలక, నగరపాలక సంస్థల పరిధిలో ఆస్తిపన్ను బకాయిలపై పేరుకుపోయిన వడ్డీని ఒకేసారి మాఫీ చేయడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇది వర్తిస్తుంది. దీనివల్ల 123 మున్సిపాలిటీల్లో రూ.2,409 కోట్ల బకాయిల వసూలు సులభతరం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.
మరోవైపు, విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని "ఆంధ్రప్రదేశ్ కోచింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ (రెగ్యులేషన్ అండ్ కంట్రోల్) రూల్స్-2026" ముసాయిదాకు ఆమోదం తెలిపారు. దీని ప్రకారం అన్ని కోచింగ్ సెంటర్లు తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలి, కనీస మౌలిక సదుపాయాలు, భద్రతా ప్రమాణాలు పాటించాలి, విద్యార్థులకు కౌన్సిలింగ్ సేవలు అందించాలి. ఇవే కాకుండా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ భవన నిర్మాణానికి అనుమతి, పలు చోట్ల భూ కేటాయింపులు వంటి ఇతర నిర్ణయాలను కూడా మంత్రిమండలి ఆమోదించింది.

# కవిత కొత్త పార్టీ తెలంగాణ ప్రజా జాగృతి

## నేడు నిజామాబాద్ వేదికగా ప్రకటన -రాజకీయ నిర్ణయాలు ప్రకటించే అవకాశం

నిజామాబాద్ల్,**మార్చి 26 ,ప్రజావినికిడి,** తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తూ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తన సొంత రాజకీయ పార్టీని ప్రకటించేందుకు సిద్ధమయ్యారు. తన రాజకీయ ప్రస్థానానికి పునాది వేసిన నిజామాబాద్ వేదికగానే ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించబోతున్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిజామాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించే అధికారిక సమావేశంలో 'తెలంగాణ ప్రజా జాగృతి' పేరుతో కొత్త పార్టీని ఆమె ప్రకటించనున్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకల తేదీని కూడా అదే వేదిక నుంచి వెల్లడించేందుకు సర్వం సిద్ధమైంది. రాబోయే నెలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో పార్టీ జెండా, అజెండా , పార్టీ గుర్తును ప్రజల ముందుకు తీసుకురావాలని కవిత భావిస్తున్నారు.



# ట్రంప్ మూర్ఖానికి ప్రపంచదేశాలు మూల్యం !

,,మార్చి 26 ,ప్రజావినికిడి,

అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఈ సంవత్సరపు అతిపెద్ద విలన్లుగా ప్రపంచంలో అవతరించారు. తమ యుద్ధ దాహానికి ప్రపంచాన్ని బలి తీసుకున్నారు. ఆయుధ సంపత్తి ఉందికదా అని ఇరాన్‌పై విచ్చలవిగిగా జరిపిన బాంబు దాడిలో ఇప్పటికే ఇరాన్ బాగా దెబ్బతింది. ఇరాన్ దాడుల్లో గల్ఫ్ దేశాలు కూడా దెబ్బిన్నాయి. ఈ క్రమంలో ఏం సాధించారో ట్రంప్ ప్రపంచానికి చెప్పాలి. గతంలో ఇరాక్‌లో ఇలాంటి దడి చేసి సద్దాం హెస్సేన్‌ను ఉరేశారు. ఇక్కడ ఖమేనీని చంపేశారు. వీరి యుద్దాలు ప్రపంచానికి సంకటంగా మారాయి. ట్రంప్ తీరుతో ప్రపంచం కొరివితో తలగోక్కున్నట్లుగా తయారయ్యింది. ఇరాన్‌ను లొంగదీసుకుంటానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. క్రమంగా వెనక్కి జారుకున్నారు. చర్చలు జరుగుతు న్నాయని, ఐదు రోజులపాటు యుద్దానికి విరామం ఇస్తున్నామని ప్రకటించారు. అయితే, ఇరాన్ మాత్రం.. యుద్ధం మొదలైనప్పటి నుంచీ ఇప్పటి వరకూ.. తమకూ అమెరికాకు మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని, తాము చర్చలకు సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. మీరు దాడులు మొదలు పెట్టి మీరే షరతులు పెడతారా అని నిలదీసింది. మేమూ షరతలు పెడతామని చెప్పింది. మొత్తమ్మీద, ట్రంప్ మాటలకు విశ్వసనీయత లేదని, రోజుకో మాట మాట్లాడటమే ఆయన తీరని మరోసారి రుజువైంది. ఏదేమైనా.. ట్రంప్ వెనక్కి తగ్గటం మాత్రం కాదనలేని వాస్తవం. ట్రంప్ తీరుపై స్వదేశంలోనూ తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇజ్రాయిల్ కోల్పోయిందేమీ లేదు క ఆనీ, అమెరికా భారీగా నష్టాన్ని మూటగట్టుకుంది. ఓ రకంగా చెప్పాలంటే యుద్ధంలో ఇరాన్ గెలిచిందనే చెప్పాలి. ఇరాన్ మీద కయ్యానికి కాలు దువ్వినప్పుడు అమెరికా-ఇజ్రాయెల్ లకు ఓ స్పష్టమైన లక్ష్యం లేదు. ఖమేనీ సారథ్యంలోని ప్రభుత్వాన్ని పడగొడతామని ఒకసారి, ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేయకుండా చూడటం అని మరోసారి, ఇరాన్ నుంచి అమెరికాకు ముప్పు పొంచి ఉందని, ఆ దేశాన్ని లొంగదీసుకుంటామని ఇంకోసారి.. ఇలా పూటకో మాట చెప్పారు ట్రంప్. మరోవైపు, తమ మీద రుద్దిన ఈ యుద్ధాన్ని ఎదుర్కొని తమ దేశ సమగ్రతను కాపాడుకునే ఏకైక, స్పష్టమైన లక్ష్యంతో ఇరాన్ యుద్ధంలోకి దిగింది. అంతులేని యుద్దాలకు ముగింపు పలుకుతానని, అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తానంటూ రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్.. అమెరికాకు ఏ విధంగానూ అవసరం లేని యుద్ధం చేస్తున్నారన్న భావన అమెరికన్లలో వ్యాపించింది. తాము కట్టిన పన్నుల్ని నెతన్యాహూ కోసం ఎందుకు ఖర్చు చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, అమెరికాలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత పెరిగాయి. స్థిరచిత్తం



లేని ట్రంప్ మాటలతో, చేతలతో అమెరికా అధ్యక్ష పదవి ఓ జోకులాగా తయారైంది. స్వయంగా ట్రంప్ మద్దతుదారులు కూడా ఈ యుద్దాన్ని సమర్థించటం లేదు. సర్వేల్లో ట్రంప్ ప్రజాదరణ రోజురోజుకీ దిగజారుతోంది. మరోవైపు, ఈ ఏడాది చివర్లో అమెరికా ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్నాయి. అధికారపక్షమైన రిపబ్లికన్ పార్టీకి పరిస్థితులు ఏమాత్రం సానుకూలంగా లేవన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే, తాజాగా వెనక్కి తగ్గారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెనెజువెలాలో అధ్యక్షుడు మదురో అధికారిక నివాసంపై దాడి చేసి రాత్రికి రాత్రి కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకొచ్చిన ట్రంప్.. ఇరాన్ మీద కూడా అదే ఎ÷-లాన్ అమలు చేయాలని భావించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ రాజధాని టెహ్రాన్‌లో సైనిక, పౌర ఉన్నతాధికారులతో సమావేశమైన తరుణంలో వారి మీద అమెరికా, ఇజ్రాయెల్ అకస్మాత్తుగా బాంబులు కురిపించాయి. వారిని హత్య చేసి యుద్ధం ప్రారంభించాయి. ఖమేనీ హత్య తర్వాత.. అప్పటి వరకూ ఉన్న అంతర్గత విభేదాలు, ప్రభుత్వం మీద ఉన్న అసమ్మతిని కూడా పక్కనపెట్టి.. దేశ పరిరక్షణకు యావత్ ఇరాన్ ఒక్కటైంది. ఆ దేశంలోని ప్రతీ పట్టణంలో.. ఓవైపు క్షిపణులు, బాంబులు పడుతున్నా కూడా బెదరకుండా.. రోడ్ల మీదికి పెద్ద సంఖ్యలో వచ్చి ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తూ ర్యాలీలు జరిపారు. ఇప్పటికీ ఇవి కొనసాగుతున్నాయి. ఇరాన్ బలాబలాలేమిటి అన్నది సమగ్రంగా సమీక్షించకుండానే ట్రంప్ ఈ యుద్ధంలోకి దిగారు. అమెరికా సైన్యాధికారులతో సంప్రదించలేదు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నేతృత్వంలోని శక్తిమంతమైన యూదు లాబీ మాటలువిని ట్రంప్ యుద్ధం నిర్ణయం తీసుకున్నారని స్వయంగా అమెరికా ఉగ్రవాద నిరోధక విభాగం డైరెక్టర్ జో కెంట్ వెల్లడించి నిరసనగా పదవికి రాజీనామా చేశారు. గల్ఫ్ మొత్తానికి యుద్దాన్ని విస్తరిస్తుందని ట్రంప్, నెతన్యాహు ఊహించి ఉండరు. ఇక హార్ముజ్ జలసంధిని అడ్డుకోవటం ద్వారా ఇరాన్ తన వద్ద ఉన్న బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించింది. దీంతో యుద్ధం ప్రభావం యావత్ ప్రపంచం మీద పడింది. దీనికి ట్రంప్ దూకుడే కారణం. ప్రపంచం యావత్తూ గ్యాస్, ఇంధనాల కొరతతో అల్లుడుతోంది. ఆయా దేవాల ఆర్థిక స్థితి దారుణంగా పడిపోయింది. ఇప్పట్లో ఈ నష్టాల నుంచి కోలుకోవడం ఎవరికైనా కష్టమే.

# మోత ప్రారంభం..

## పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిన నయారా

,,మార్చి 26 ,ప్రజావినికిడి,




పశ్చిమాసియా యుద్ధం వల్ల అంతర్జాతీయంగా క్రూడాయిల్ సరఫరాకు ఆటంకాలు ఏర్పడుతున్న తరుణంలో, దేశీయంగా ఇంధన ధరల సెగ మొదలైంది. ముఖ్యంగా ప్రైవేట్ చమురు దిగ్గజం నయారా ఎనర్జీ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు వాహనదారులకు పెద్ద షాక్ ఇచ్చింది. రష్యాకు చెందిన 'రాస్‌నెఫ్ట్' భాగస్వామ్యం ఉన్న ఈ సంస్థ... పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా పెంచుతూ సామాన్యుడి జేబుకు చిల్లు పెట్టింది.నయారా ఎనర్జీ దేశ వ్యాప్తంగా ఉన్న తన 7,000 అవుట్‌లెట్లలో లీటరు పెట్రోల్‌పై రూ. 5, డీజిల్‌పై రూ. 3 వరకు ధరలను పెంచింది. కొన్ని రాష్ట్రాల్లో వ్యాట్ ప్రభావంతో ఈ పెంపు రూ. 5.30 కి కూడా చేరింది. ఇండస్ట్రియల్ డీజిల్ ధరను లీటరుకు ఏకంగా రూ. 22 పెంచింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరల అస్థిరత, సప్లై చైన్ సమస్యలనే కారణాలుగా చూపుతూ ఈ పెంపును తక్షణమే అమలులోకి తెచ్చారు. అయితే, ఊరట కలిగించే విషయం ఏంటంటే... మార్కెట్‌లో 90 శాతం వాటా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం, మరో ప్రైవేట్ దిగ్గజం రిలయన్స్-బీపీ ప్రస్తుతానికి సాధారణ ఇంధన ధరలను స్థిరంగా ఉంచాయి.యుద్ధం ముదురుతున్న కొద్దీ ప్రభుత్వ రంగ సంస్థలు కూడా రేట్లను పెంచుతాయేమోనన్న భయంతో వాహనదారులు బంకుల వద్ద క్యూ కడుతున్నారు. పశ్చిమాసియా సంక్షోభం ఇప్పట్లో ముగియకపోతే దేశవ్యాప్తంగా పెట్రోల్ ధరలు ఎక్కడికో వెళతాయనే ఆందోళన కూడా వ్యక్తమవుతోంది.

# పంటపొలాల్లోనే ఏనుగుల తిష్ట

## ఆందోళనలో రైతులు

**చిత్తూర్లు,మార్చి 26 ,ప్రజావినికిడి,**చంద్రగిరి మండలం, ఎగువ కూచివారిపల్లె పంట పొలాల్లో పగలు కూడా ఏనుగులు తిష్ట వేస్తున్నాయి. దీంతో రైతులు విలవిలలాడిపోతున్నారు. కొన్ని రోజులుగా ఏనుగుల మంద గ్రామంలోని పంట పొలాలపై పడి బీభత్సం సృష్టిస్తోంది. సాధారణంగా రాత్రి వేళల్లో వచ్చే ఏనుగులు, ఇప్పుడు ఏకంగా పట్టపగలే పొలాల్లో తిష్టవేస్తుండటంతో రైతులు ప్రాణభయంతో వణికిపోతున్నారు. బుధవారం ఎగువ కూచువారి పల్లె రైతుల పొలాల్లో ఏనుగులు మామిడి తోటలు, ఇతర పంటలను తొక్కి వేయడమే కాకుండా, చెట్ల కొమ్మలను విరిచివేసి భారీ నష్టాన్ని కలిగించాయి. సాగునీటి పైపులను, మోటార్లను సైతం ధ్వంసం చేస్తున్నాయి. అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఏనుగులను అడవిలోకి మళ్లించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. పంట నష్టపోయిన తమకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

# ఎర్రచందనం అక్రమ రవాణా కేసు

## వైసిపి నేతకు జైలు శిక్ష విధించిన కోర్టు

**చిత్తూర్లు,,మార్చి 26 ,ప్రజావినికిడి,**

శేషాచలం అడవుల నుంచి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వైసీపీ నాయకుడికి తిరుపతి ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు జైలుశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. ఎర్రావారిపాలెం మండలం యనమలవారిప్లలెకు చెందిన ఉటుకూరి చెంగల్‌రెడ్డి, తిమ్మసముద్రానికి చెందిన వెంకట్‌రెడ్డి 2015వ సంవత్సరంలో శేషాచలం అడవుల నుంచి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డారు. వీరిపై భాకరాపేట స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. చెంగల్‌రెడ్డిపై నేరం రుజువు కావడంతో తిరుపతి ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి రెండేళ్ళ జైలు శిక్ష, రూ.20 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఇ-బిస2.తూణజరిమానా చెల్లించకపోతే మరో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించాల్సివుంటుందన్నారు. ఈ కీలకమైన కేసు విచారణ, పర్యవేక్షణ, కోర్టు లైజనింగ్‌లో కృషి చేసిన డీఎస్పీ ప్రసాద్, స్పెషల్ ప్రాసిక్యూటర్ అమరనారాయణ, అప్పటి ఎస్ఐ నెట్టి కంఠయ్య, ప్రస్తుత సీఐ సత్యనారాయణ, ఎస్ఐ కృష్ణయ్య, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ హరినాథ్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ నరసింహులును ఎస్పీ సుబ్బరాయుడు అభినందించారు. శిక్ష పడిన చెంగల్‌రెడ్డి భార్య రె÷-డడెమ్మ ప్రస్తుతం ఎర్రావారిపాలెం ఇన్‌చార్జ్ ఎంపీపీగా వుండగా చెంగల్‌రెడ్డి గతంలో మండల వైసీపీ అధ్యక్షుడిగా పనిచేశారు. ఈయనపై పలు ఎర్రచందనం అక్రమ కేసులు నమోదయ్యాయి.

# యాప్‌లకు బానిసగా మార్చారు..

## మెటా, యూట్యూబ్‌లకు జరిమానా!

,,మార్చి 26 ,ప్రజావినికిడి,

ప్రముఖ సోషల్ మీడియా సంస్థలు మెటా (ఇన్‌స్టాగ్రామ్ మాతృసంస్థ), యూట్యూబ్‌లకు అమెరికాలో భారీ ఎదురుదెబ్బ తగిలింది. తమ ప్లాట్‌ఫామ్‌లు వినియోగదారులను వ్యసనపరులుగా మార్చేలా ఉన్నాయని, ముఖ్యంగా పిల్లలు, టీనేజర్లపై వాటి ప్రభావం గురించి హెచ్చరించడంలో విఫలమయ్యాయని లాస్ ఏంజిల్స్ కోర్టు జ్యూరీ చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. ఈ కేసులో బాధితురాలైన యువతికి 6 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.50 కోట్లు) నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించింది.

### కేసు నేపథ్యం ఏమిటి?

కాలే జి.ఎమ్. అనే 20 ఏళ్ల యువతి ఈ కేసు దాఖలు చేసింది. చిన్నతనం నుంచే ఈ ప్లాట్‌ఫామ్‌ల వాడకం మొదలుపెట్టి, సంవత్సరాల తరబడి వాటికి బానిసగా మారానని ఆమె తన వాంగ్మూలంలో పేర్కొంది. దీనివల్ల తాను తీవ్రమైన ఆందోళన, డిప్రెషన్, బాడీ డిస్మార్ఫియా వంటి మానసిక సమస్యలతో బాధపడ్డానని తెలిపింది. ఆరేళ్ల వయసులో యూట్యూబ్ వీడియోలు చూడటం, తొమ్మిదేళ్లకే ఇన్‌స్టాగ్రామ్ ఖాతా తెరవడం చేశానని చెప్పింది. "ఎప్పుడూ వాటిపైనే ఉండాలనిపించేది. వాటిని




చూడకపోతే ఏదో కోల్పోతున్నాననే భావన కలిగేది" అని ఆమె కోర్టుకు వివరించింది.

యువతి తరఫు న్యాయవాది మార్క్ లానియర్ వాదిస్తూ, ఈ కంపెనీలు ఉద్దేశపూర్వకంగానే పిల్లలను ఆకట్టుకునేలా తమ ప్లాట్‌ఫామ్‌లను రూపొందించాయని ఆరోపించారు. "వారికి తెలుసు! వాళ్లు పిల్లలనే లక్ష్యంగా చేసుకున్నారు" అని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలంటే కఠినమైన శిక్ష విధించాలని కోరారు.

### కంపెనీల వాదన ఇదే..

అయితే, ఈ ఆరోపణలను మెటా, గూగుల్ యాజమాన్యాలు తోసిపుచ్చాయి. బాధితురాలి మానసిక సమస్యలకు వ్యక్తిగత పరిస్థితులు, స్కూల్‌లో ఎదురైన బెదిరింపులు కూడా కారణమై ఉండవచ్చని వాదించాయి. తమ ప్లాట్‌ఫామ్‌లు వ్యసనం కలిగించేలా రూపొందించలేదని మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్, ఇన్‌స్టాగ్రామ్ హెడ్ ఆడమ్ మోస్సేరి తెలిపారు. వినియోగదారుల సమయాన్ని పెంచడం తమ లక్ష్యం కాదని, వారికి ఉపయోగపడే సేవలు అందించడమే తమ ఉద్దేశమని జుకర్‌బర్గ్ చెప్పారు.

ఈ తీర్పుపై అప్పీల్‌కు వెళతామని మెటా, యూట్యూబ్ ప్రకటించాయి. యువత మానసిక ఆరోగ్యం చాలా సంక్లిష్టమైన అంశమని, దానికి ఒకే యాప్‌ను కారణంగా చూపలేమని మెటా ప్రతినిధి తెలిపారు. మరోవైపు యూట్యూబ్ ఒక స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ మాత్రమేనని, సోషల్ మీడియా సైట్ కాదని గూగుల్ ప్రతినిధి పేర్కొన్నారు.ప్రస్తుతం కాలిఫోర్నియాలోనే మెటా, యూట్యూబ్, స్నాప్‌చాట్, టిక్‌టాక్‌లపై ఇలాంటివి 3,000కు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో తాజా తీర్పు ఆ కేసులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని, మరిన్ని సెటిల్‌మెంట్లకు దారితీయవచ్చని న్యాయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# నేడు శ్రీరామనవమి వేడుక

## శోభాయాత్రకు భారీగా ఏర్పాట్లు -యాత్ర మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్ల,,మార్చి 26 ,ప్రజావినికిడి,**


శ్రీరామనవమి శోభాయాత్ర సందర్భంగా హైదరాబాద్ నగరంలో శుక్రవారం ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. సీతారాంబాగ్ దేవాలయం నుంచి కోఠిలోని హనుమాన్ వ్యాయామశాల వరకు శోభాయాత్ర జరగనుంది. ఈ మార్గంలో వాహనాలకు అనుమతి ఉండదు. శోభాయాత్ర సమయంలో ట్రాఫిక్‌ను ఇతర మార్గాల్లోకి మళ్లించనున్నారు. సీతారాంబాగ్, బోయిగూడ కమాన్ నుంచి మల్లేపల్లి ఎక్స్ రోడ్స్ వైపు ట్రాఫిక్ మళ్లించనున్నారు. మంగళ్‌హాట్, గాంధీ విగ్రహం, పురానాపూల్, జుమేరాత్ బజార్ నుంచి వచ్చే వాహనాలను టక్కర్‌వాడీ జంక్షన్ వైపు డైవర్ట్ చేయనున్నారు. ఎంజే బ్రిడ్జ్, బేగంబజార్, అఫ్జల్‌గంజ్, సిటీ కాలేజీ వైపు వెళ్లే వాహనాలను జుమేరాత్ బజార్ మీదుగా మళ్లించనున్నారు. అబిడ్స్ జీపీఓ, సుల్తాన్ బజార్, కోఠి, అబిడ్స్ ప్రధాన రోడ్ల వద్ద ట్రాఫిక్‌ను నిలిపివేయనున్నారు. బేగంబజార్, అఫ్జల్‌గంజ్, ఎంజే మార్కెట్, కోఠి, కాచిగూడ ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ రద్దీగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా



చర్యలు తీసుకునేందుకు హైదరాబాద్ పోలీసులు సిద్ధమవుతున్నారు. సీతారాంబాగ్ టెంపుల్ నుంచి సుల్తాన్‌బజార్ వరకు జరిగే ఈ శోభాయాత్ర మార్గంలో వాహనాలకు మళ్లింపులు అమలు చేస్తారు. ప్రత్యేకంగా బేగంబజార్, అఫ్జల్‌గంజ్, ఎంజే మార్కెట్, కోఠి, కాచిగూడ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఉండే అవకాశం ఉంది. ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు. శ్రీరామనవమి శోభాయాత్రను అత్యంత వైభవంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సర్వం సిద్ధమయ్యారు. 2010లో ప్రారంభమైన ఈ యాత్ర అతి తక్కువ కాలంలోనే దేశవ్యాప్త గుర్తింపు పొందిందని, సీతారాం బాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే ఈ వేడుకను భక్తులు క్రమశిక్షణతో జరుపుకోవాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కోరారు.

# సీజన్ మధ్యలో బరిలోకి దిగుతా...

**• కెప్టెన్ ప్యాట్ కమిన్స్ వెల్లడి**



ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులకు ఆ జట్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ గుడ్ న్యూస్ చెప్పాడు. వెన్ను గాయంతో బాధపడుతున్న తాను వేగంగా కోలుకుంటున్నానని, సీజన్ మధ్యలో బరిలోకి దిగుతానని తెలిపాడు. ఇంగ్లండ్‌తో యాషెస్ సిరీస్ సందర్భంగా వెన్ను గాయానికి గురైన ప్యాట్ కమిన్స్.. అప్పటి నుంచి ఆటకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ గాయం కారణంగానే అతను ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 కూడా ఆడలేదు. ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభ మ్యాచ్‌లకు కూడా ప్యాట్ కమిన్స్ దూరమయ్యాడు. అతని గైర్హాజరీలో సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్సీ బాధ్యతలను ఇషాన్ కిషన్‌కు అప్పగించారు. గాయంతో ఆరంభ మ్యాచ్‌లకు దూరమైనా.. ప్యాట్ కమిన్స్ బుధవారం సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో కలిసాడు. గాయంతో ఇబ్బంది పడుతున్నా జట్టుతో కలిసి అతను ప్రయాణించనున్నాడు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో బుధవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో కమిన్స్ పాల్గొన్నాడు. వార్మప్‌లు, ఫీల్డింగ్, క్యాచ్‌లు ప్రాక్టీస్ చేశాడు. తక్కువ రనప్‌తో ఖాళీ నెట్స్‌లో కొన్ని బంతులు కూడా బౌలింగ్ చేశాడు.తాజాగా టీమ్ సోషల్ మీడియా టీమ్‌తో మాట్లాడిన కమిన్స్.. తాను కోలుకుంటున్నానని.. సీజన్ మధ్యలో జట్టుకు అందుబాటులోకి వస్తానని చెప్పాడు.

# చరిత్ర సృష్టించనున్న భువనేశ్వర్ కుమార్



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుస్టార్ పేసర్ భువనేశ్వర్ కుమార్.. సరికొత్త చరిత్రను లిఖించేందుకు సిద్ధమయ్యాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా తన పాత జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే తొలి మ్యాచ్‌లో భువనేశ్వర్ కుమార్ రెండు వికెట్లు తీస్తే వరల్డ్ రికార్డ్ నమోదు చేయనున్నాడు. ఐపీఎల్ కెరీర్‌లోనే 200 వికెట్లు తీసిన తొలి పేసర్‌గా చరిత్రకెక్కనున్నాడు. ఇప్పటివరకు 190 మ్యాచులు ఆడిన ఈ ఆర్‌సీబీ స్వింగ్ కింగ్ 27.33 సగటుతో 198 వికెట్లు పడగొట్టాడు. ఇందులో రెండు ఐదు వికెట్ల ప్రదర్శనలు, రెండు నాలుగు వికెట్ల ప్రదర్శనలు ఉన్నాయి. ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో పంజాబ్ కింగ్స్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ మాత్రమే అతని కంటే ముందున్నాడు. అత్యధిక ఐపీఎల్ వికెట్లు తీసిన పేసర్ల జాబితాలో భువనేశ్వర్ కుమార్ తర్వాత ముంబై ఇండియన్స్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా ఉన్నాడు. అతను 145 మ్యాచుల్లో 22.02 సగటుతో 183 వికెట్లు తీశాడు. చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ప్లేయర్ డ్వేన్ బ్రావో 161 మ్యాచుల్లో 183 వికెట్లతో బుమ్రా సరసన నిలిచాడు. ఈ సీజన్‌లో బుమ్రా 200 వికెట్ల మైలురాయి అందుకునే అవకాశం ఉంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో భువనేశ్వర్ కుమార్‌ను ఆర్‌సీబీ రూ.10.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. వేలంలో లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ జట్లతో పోటీపడి మరి కొనుగోలు చేసింది. ఆ సీజన్‌లో 14 ఇన్నింగ్స్‌ల్లో 17 వికెట్లతో ఆర్‌సీబీ విజయంలో భువీ కీలక పాత్ర పోషించాడు. ఆర్‌సీబీ తరఫున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు.36 ఏళ్ల భువనేశ్వర్ కుమార్‌కు కొత్త బంతితో అద్భుతమైన రికార్డు ఉంది. పవర్‌ప్లే ఓవర్లలో అతను అత్యధికంగా 79 ఐపీఎల్ వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో ముంబై ఇండియన్స్ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ మాత్రమే ఈ భారత వెటరన్‌కు దగ్గరగా ఉన్నాడు. పవర్‌ప్లేలో తీసిన మొత్తం 79 వికెట్లలో 29 వికెట్లను ఇన్నింగ్స్ మొదటి ఓవర్‌లోనే పడగొట్టడం అతని ప్రత్యేకత. గత సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన గత మ్యాచ్‌లో భువనేశ్వర్ కుమార్ 43 పరుగులిచ్చి ఒకే వికెట్ తీసాడు. ట్రావిస్ హెడ్ మాత్రమే ఔట్ చేశాడు. ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ 94 పరుగులతో అజేయంగా నిలిచాడు.

# ఐపీఎల్ మ్యాచ్ టిక్కెట్ల బ్లాక్ దందా..

**• కర్ణాటక ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు**




ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభ మ్యాచ్‌కు ముందే బెంగళూరులో టికెట్ల లొల్లి మొదలైంది. మార్చి 28న స్థానిక చిన్నస్వామి స్టేడియం వేదికగా డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య తొలి మ్యాచ్ జరగనుంది. ఈ హై ఓల్టేజ్ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్ల పంపిణీ వ్యవహారం ఇప్పుడు కర్ణాటకలో తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. మ్యాచ్ చూసేందుకు మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత పాస్‌లు లేదా వీఐపీ టికెట్లు ఇవ్వకపోవడంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయానంద కాశప్పనవర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం తీరును ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ప్రభుత్వ స్థలంలో స్టేడియం నిర్మించుకుని, ప్రభుత్వం నుంచి అన్ని రకాల మౌలిక సదుపాయాలు, ఇతర సహకారాలు పొందుతున్న కేఎస్‌సీఏ కనీసం ప్రజాప్రతినిధులను గౌరవించడం లేదని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యేల కుటుంబాలకు కనీస ప్రాధాన్యం ఇవ్వకపోవడం దారుణమంటూ ఆయన బహిరంగంగానే తన అసంతృప్తిని వ్యక్తం చేయడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది. మార్చి 28న జరిగే తొలి మ్యాచ్ కోసం మంత్రులు, ఎమ్మెల్యేలకు ఇప్పటివరకు ఎలాంటి టికెట్లు కేటాయించలేదని కాశప్పనవర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సౌకర్యాలు వాడుకుంటూనే తమను కేఎస్‌సీఏ అధికారులు అవమానిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులైన తాము సామాన్యుల్లా క్యూలైన్లలో నిలబడి టికెట్లు కొనుగోలు చేయలేమని తేల్చి చెప్పారు. కాబట్టి ప్రొటోకాల్ ప్రకారం ఒక్కో ఎమ్మెల్యేకు కనీసం ఐదు వీఐపీ టికెట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వీఐపీల హోదాను దృష్టిలో ఉంచుకుని క్రికెట్ అసోసియేషన్ తగిన విధంగా వ్యవహరించాలని ఆయన హితవు పలికారు. కేవలం వీఐపీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా, టికెట్ల విక్రయాల్లో కేఎస్‌సీఏ భారీ అక్రమాలకు పాల్పడుతోందని ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు చేశారు. బ్లాక్ మార్కెట్‌లో టికెట్లను యథేచ్ఛగా అమ్ముకుంటున్నారని విమర్శించారు. అధికారికంగా రూ.5 వేల ధర ఉన్న టికెట్‌ను రూ.35 వేలకు అక్రమంగా విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఆన్‌లైన్‌లో బుకింగ్ ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే టికెట్లు అన్నీ అమ్ముడైపోయినట్లు చూపిస్తున్నారని, దీని వెనుక పెద్ద దందా నడుస్తోందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలతో ఈ వివాదం ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంది. మరోవైపు సామాన్య క్రికెట్ అభిమానులు సైతం టికెట్ల విక్రయాల్లో పారదర్శకత లోపించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి ఆన్‌లైన్‌లో వేచి చూసినా టికెట్లు దొరకడం లేదని ఫ్యాన్స్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అసలు టికెట్లు ఎవరికి అమ్ముతున్నారో క్రికెట్ బోర్డు స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఎమ్మెల్యే చేసిన ఈ తీవ్రమైన ఆరోపణలు, బ్లాక్ మార్కెటింగ్ విమర్శలపై కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి వివరణ ఇవ్వలేదు.



# మరో టైటిల్‌పై సన్‌రైజర్స్ గురి

ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మరో టైటిల్‌పై గురిపెట్టింది. చివరగా ఆరెంజ్ ఆర్మీ డేవిడ్ వార్నర్ సారథ్యంలో 2016లో టైటిల్ అందుకుంది. ఆ తర్వాత 2018, 2024 సీజన్లలో ఫైనల్ చేరినా విజేతగా నిలవలేకపోయింది. గతేడాది పేలవ ప్రదర్శనతో ఆరో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ సారైనా మెరుగైన ప్రదర్శన చేసి టైటిల్ అందుకోవాలనే కసితో ఉంది. అయితే ఫిట్‌నెస్ సమస్యలతో ప్యాట్ కమిన్స్ ఆరంభ మ్యాచ్‌లకు దూరం కావడం జట్టుకు గట్టి ఎదురుదెబ్బ. విధ్వంసకర బ్యాటర్లతో బ్యాటింగ్ విభాగం బలంగా ఉన్నా బౌలింగ్ విభాగం బలహీనంగా ఉంది. ప్యాట్ కమిన్స్ లేని లోటును తీర్చే బౌలర్ ఎవరా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. అంతేకాకుండా వేలంలోకి వదిలేసిన మహమ్మద్ షమీ స్థానాన్ని భర్తీ చేసే బౌలర్ ఎవరూ జట్టులో కనిపించడం లేదు. దాంతోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ 250ం పరుగులు చేసినా మ్యాచ్ గెలవలేదని ఆకాశ్ చోప్రా వంటి విశ్లేషకులు బల్ల గుద్ది చెబుతున్నారు. విధ్వంసకర బ్యాటర్లు జట్టులో ఉన్నా.. దూకుడుగా ఆడి ఆల్‌టైమ్ రికార్డు స్కోర్లు నమోదు చేసినా.. జట్టు గెలుస్తుందా? అంటే చెప్పలేని పరిస్థితి నెలకొంది. గత సీజన్‌లోనూ పేలవ బౌలింగ్ సన్‌రైజర్స్ విజయవకాశాలను దెబ్బతీసింది. ప్రాక్టీస్‌లో ఆరెంజ్ ఆర్మీ విధ్వంసకర బ్యాటర్లే దూకుడుగా ఆడి బౌలర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నారనే వాదన కూడా ఉంది. ఈ క్రమంలోనే దూకుడే జట్టుకు బలం, బలహీనతగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

గత సీజన్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్లాట్ పిచ్‌లపై ఆడిన మ్యాచ్‌ల్లో గెలవగా.. స్లో వికెట్స్‌పై ఓటమిపాలైంది. కాస్త నెమ్మదిగా ఉన్న పిచ్‌పై సన్‌రైజర్స్ బ్యాటర్లు తేలిపోతుండగా..

బౌలర్లు పూర్తిగా చేతులెత్తేస్తున్నారు.ఈ సమస్యను అధిగమించేందుకే సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ బౌలర్లను కొనుగోలు చేసింది. స్మరణ్ రవిచంద్రన్, హర్ష్ దూబె, శివాంగ్ కుమార్, ప్రఫుల్ హింగె, శివమ్ మావి, సకిబ్ హుస్సేన్, క్రైనిస్ ఫులెట్రా అనే బౌలర్లను కొనుగోలు చేసింది.

అయితే ఇందులో మెజార్టీ ఆటగాళ్లకు ఐపీఎల్ ఆడిన అనుభవం లేదు. వీళ్లలో ఏ ఇద్దరు అసాధారణ ప్రదర్శన కనబర్చినా సన్‌రైజర్స్ బౌలింగ్ కష్టాలు తీరుతాయి. లేదంటే జట్టు మరోసారి ప్లే ఆఫ్స్ చేరకుండా అస్సాం ట్రైన్ ఎక్కాల్సిందే.

# పాకిస్థాన్ ఆటగాళ్లపై వార్నర్ ఆగ్రహం



పాకిస్థాన్ ఆటగాళ్లపై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. పాకిస్థాన్ ప్రీమియం ఆటగాళ్లకు కనీస ఇంగిత జ్ఞానం లేదని, ప్రెస్‌మీట్‌లో ఎలా ఉండాలో కూడా తెలియదని అసహనం వ్యక్తం చేశాడు.పాకిస్థాన్ సూపర్ లీగ్ 2026 సీజన్ నేపథ్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డేవిడ్ వార్నర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.పాకిస్థాన్ సూపర్ లీగ్(పీఎస్ఎల్) 2026 సీజన్‌కు నేడు తెరలేవనుంది. ఈ క్రమంలో బుధవారం లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో కెప్టెన్ల రౌండ్ టేబుల్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ టోర్నీలో కరాచీ కింగ్స్‌కు సారథ్యం వహిస్తున్న డేవిడ్ వార్నర్.. పాక్ ఆటగాళ్ల తీరును తప్పుబడుతూ అసహనం వ్యక్తం చేశాడు.ప్రెస్ మీట్‌లో వార్నర్ తన జట్టు వ్యూహాల గురించి సీరియస్‌గా వివరిస్తుండగా.. పక్కనే కూర్చున్న ఇతర జట్ల కెప్టెన్లు షాహీన్ అఫ్రిది, మహ్మద్ రిజ్వాన్, సౌద్ షకీల్ ఒకరిపై ఒకరు జోకులు పేల్చుకుంటూ నవ్వుకున్నారు. వార్నర్ చెప్పే మాటలను పట్టించుకోలేదు. దాంతో అతను తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. 'అసలు ఇక్కడ ఏం జరుగుతోంది? ఇలా అడుగుతున్నందుకు క్షమించండి. ఇక్కడ కొంతమంది స్కూల్ పిల్లల్లా ప్రవర్తిస్తున్నారు. వీళ్లు తమను తాము ప్రీమియం ప్లేయర్స్ అని పిలుచుకుంటున్నారు. కానీ వీరి ప్రవర్తన మాత్రం చిన్న పిల్లల కంటే అధ్వాన్నంగా ఉంది. ఒక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఎలా ప్రవర్తించాలో కూడా వీరికి తెలియదా?'అని మండిపడ్డాడు.డేవిడ్ వార్నర్ చేసిన ఈ వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. వార్నర్‌ను కొందరు తప్పుబడుతుంటే మరికొందరు సమర్థిస్తున్నారు. అంతర్జాతీయ ప్రెస్ మీట్స్‌లో ప్రొఫెషనలిజం ఉండాల్సిందేనని వార్నర్‌కు మద్దతు తెలుపుతున్నారు.

# టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వడమే నా లక్ష్యం

**• ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ పృథ్వీ షా వ్యాఖ్యలు**



టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వడమే తన లక్ష్యమని ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ పృథ్వీ షా అన్నాడు. అందుకోసం ఎంతకైనా తెగిస్తానని, 200 శాతం కష్టపడుతానని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ వేలంలో అన్‌సోల్డ్‌గా నిలిచిన పృథ్వీ షాను ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ కనుకరించి రూ.75 లక్షల కనీస ధరతో కొనుగోలు చేసింది.అతనికి తుది జట్టులో చోటు దక్కుతుందా? లేదా?అనేది గ్యారెంటీ లేదు. ఐపీఎల్ 2026 సీజన్ నేపథ్యంలో ఓ వార్తా ఏజెన్సీతో మాట్లాడిన పృథ్వీ షా.. టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వడమే తన ఏకైక లక్ష్యమని చెప్పాడు. 'టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వడం కోసం నేను ఇంకా క్రికెట్ ఆడుతున్నాను. ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు. అందుకోసం నేను చాలా కష్టపడుతున్నాను. గతంలో కంటే మూడు రెట్లు ఎక్కువ కష్టపడుతున్నాను. వాస్తవానికి ఈ విషయం గురించి మాట్లాడటానికి నాకు ఇష్టం లేదు. కానీ భారత జట్టులోకి తిరిగి రావడానికి, ట్రోఫీని గెలవడానికి నా సాయశక్తులా ప్రయత్నిస్తాను. జట్టు విజయం కోసం 100 శాతం కాదు.. 200 శాతం కృషి చేస్తాను.గత కొన్నేళ్లుగా నేను ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నాను. వాటన్నింటినీ నేను చిరునవ్వుతో స్వీకరించాను. నేను తిరిగి జట్టులోకి వచ్చినా.. అవన్నీ నా మనసులోనే ఉంటాయి. టీమిండియాలోకి రావాలంటే ఒకటే మార్గం. కష్టపడాలి.. సాయశక్తుల కృషి చేయాలి. తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోవాలి.ఢిల్లీ క్యాపిటల్స్ తుది జట్టులో చోటు గురించి ఆలోచించడం లేదు. ఒకవేళ కేఎల్ రాహుల్ ఓపెనర్‌గా బరిలోకి దిగితే.. అతనితో కలిసి ఎవరు ఆడినా బాగా ఆడాలి. నేనే ఓపెనింగ్ చేయాలని కోరుకోవడం లేదు. ఎవరు ఓపెనింగ్ చేసినా.. జట్టుకు విజయాన్ని అందించాలి.తుది జట్టులో ఖచ్చితంగా పోటీ ఉంది. మీరు రంజీ ట్రోఫీ ఆడినా.. ఐపీఎల్ , టీమిండియా, ఇండియా-ఏ తరఫున ఆడినా క్రికెట్‌లో పోటీ అనేది ఉంటుంది. ప్రస్తుతం 10 మంది ఓపెనర్లు ఉన్నారు. కాబట్టి పోటీ ఖచ్చితంగా ఉంటుంది.'అని పృథ్వీ షా చెప్పుకొచ్చాడు. అండర్ 19 ప్రపంచకప్ విజయంతో భారత క్రికెట్‌లోకి తారాజువ్వలా దూసుకొచ్చిన పృథ్వీ షా అంతే వేగంగా జట్టుకు దూరమయ్యాడు. టీమిండియా భవిష్యత్తు సారథి అవుతాడని ప్రశంసలు అందుకున్న ఈ ముంబై కుర్రాడు.. ప్రస్తుతం ఐపీఎల్‌లోనూ నిలదొక్కుకోలేకపోతున్నాడు. గాయాలు, ఫిట్‌నెస్ సమస్యలతో పాటు చెడు స్నేహాలు పృథ్వీ షా కెరీర్‌ను నాశనం చేశాయి.

### పాక్‌పై దాడుల కథతో వివేక్ అగ్నిహోత్రి కొత్త సినిమా

# ‘ఆపరేషన్ సిందూర్‘



‘ది కశ్మీర్ ఫైల్స్‘, ‘ది వ్యాక్సిన్ వార్‘ వంటి చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి తన తదుపరి ప్రాజెక్టును ప్రకటించారు. ‘ఆపరేషన్ సిందూర్‘ పేరుతో తెరకెక్కనున్న ఈ సినిమా కోసం ప్రముఖ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ అధినేత భూషణ్ కుమార్‌తో చేతులు కలిపినట్లు ఆయన వెల్లడించారు. సరిహద్దు అవతల భారత సైన్యం నిర్వహించిన రహస్య సైనిక చర్యల ఆధారంగా ఈ చిత్రం ఉండబోతోందని తెలిపారు. ఈ సినిమా కథకు లెఫ్టినెంట్ జనరల్ కేజేఎస్ ‘టినీ‘ ధిల్లాన్ రాసిన “ఆపరేషన్ సిందూర్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఇండియాస్ డీప్ స్ట్రైక్స్ ఇన్‌సైడ్ పాకిస్థాన్“ అనే పుస్తకం ఆధారం. ఈ విషయాన్ని వివేక్ అగ్నిహోత్రి ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. “ఉపఖండంలో భద్రతా నిర్వచనాన్ని మార్చేసి, పాకిస్థాన్ అణు బూటకాన్ని బట్టబయలు చేసిన కథ ‘ఆపరేషన్ సిందూర్‘. దీనికోసం నేను, భూషణ్ కుమార్ చేతులు కలిపాం“ అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కేవలం సంచలనం సృష్టించడానికి కాదని, వాస్తవాలను స్పష్టంగా సినిమా మాధ్యమం ద్వారా చెప్పడానికే ఈ సినిమా తీస్తున్నట్లు వివరించారు. పుస్తకంలోని వివరాల ప్రకారం 2025 ఏప్రిల్ లో జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం వద్ద జరిగిన ఉగ్రదాడిలో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి ప్రతీకారంగా భారత సైన్యం మేలో ‘ఆపరేషన్ సిందూర్‘ పేరుతో ఒక సైనిక చర్యను ప్రారంభించింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని జైషే మహ్మద్, లష్కరే తోయిబా వంటి ఉగ్రవాద సంస్థల స్థావరాలపై భారత్ మిస్సైల్ దాడులు చేసింది. ఈ వాస్తవ ఘటనల ఆధారంగా భారత సాయుధ దళాలలోని పలు విభాగాల నుంచి సమాచారం సేకరించి, క్షేత్రస్థాయిలో విస్తృతమైన పరిశోధన చేసి ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఉపఖండ భద్రతా పరిణామాలను మార్చేసిన ఈ సైనిక వ్యూహాలను వెండితెరపై ఆవిష్కరించడమే ఈ సినిమా లక్ష్యమని వివేక్ అగ్నిహోత్రి స్పష్టం చేశారు.

# బాలకృష్ణకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్.. ఢిల్లీ సీఎం చేతుల మీదుగా ప్రదానం

ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అరుదైన గౌరవం అందుకున్నారు. భారతీయ చిత్ర పరిశ్రమకు దశాబ్దాలుగా అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఆయనకు ప్రతిష్ఠాత్మక ‘లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్’ (జీవితకాల సాఫల్య) పురస్కారం లభించింది. దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం ప్రారంభమైన ‘అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఢిల్లీ (×ఖీఖీణ) 2026’ వేడుకల్లో ఆయన ఈ అవార్డును స్వీకరించారు.

ఢిల్లీలోని భారత్ మండపంలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేఖా గుప్తా చేతుల మీదుగా బాలకృష్ణ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. బాలకృష్ణతో పాటు సీనియర్ నటి షర్మిలా ఠాగూర్, దివంగత నటుడు ధర్మేంద్రకు కూడా జీవితకాల సాఫల్య పురస్కారాలను ప్రకటించారు. ధర్మేంద్ర తరపున ఆయన కుటుంబ సభ్యులు ఈ అవార్డును స్వీకరించారు. ఈ వేడుకలను ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, మంత్రులు కపిల్ మిశ్రా, పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ, నటీమణులు హేమమాలిని, కంగనా రనౌత్, షర్మిలా ఠాగూర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బాలకృష్ణకు ఈ గౌరవం దక్కడం పట్ల ఆయన అభిమానులు, సినీ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# గుండెలు పిండేసిన ప్రియాంక చోప్రా!




గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కేవలం వెండితెరపైనే కాదు. నిజ జీవితంలోనూ ఎంతో మందికి స్ఫూర్తినిస్తుంటారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు సామాన్య మధ్యతరగతి ప్రజల గుండెలను పిండేశాయి. సమాజంలో -విజయం- అనే పదానికి ఉన్న అర్థాన్ని ఆమె పూర్తిగా మార్చేసారు. ప్రతిరోజూ తమ ఇష్టం లేని పనిని కూడా బాధ్యత కోసం చేసేవారే అసలైన విజేతలని కొనియాడారు. -చాలా మందికి తాము చేసే ఉద్యోగాలంటే ఇష్టం ఉండదు. కానీ తమ కుటుంబాలను పోషించుకోవడానికి, పిల్లల భవిష్యత్తు కోసం, కడుపు నింపుకోవడం కోసం వారు ప్రతిరోజూ ఆ ఇష్టం లేని పనులకే వెళ్తుంటారు. అలాంటి వారు పడే కష్టం, వారు చూపే అంకితభావం నా దృష్టిలో అత్యంత గొప్ప విజయం అని పేర్కొన్నారు. కేవలం లక్ష్యాలను సాధించే వారు మాత్రమే విజేతలు కాదు. కడుపు నింపుకోవడానికి బాధ్యతలను మోసేవారు కూడా వీరులే అని పీసీ అభిప్రాయపడ్డారు. సాధారణంగా సెలబ్రిటీలు -మీకు నచ్చిన పనినే చేయండి.. అప్పుడే విజయం వస్తుంది- అని చెబుతుంటారు. కానీ ప్రియాంక మాత్రం చాలా మంది వాస్తవ జీవితాన్ని ప్రస్తావించారు. -ప్రతి ఒక్కరికీ తమకు నచ్చిన పని చేసే అవకాశం దొరకదు. ఇష్టం లేకపోయినా ముఖంపై చిరునవ్వుతో బాధ్యతను నెరవేర్చే వ్యక్తిలో ఉండే ఆత్మస్థైర్యం సామాన్యమైంది కాదు. ఆ పట్టుదలే వారిని నా దృష్టిలో ఒక సూపర్ హీరోని చేస్తుంది- అని చెప్పుకొచ్చారు. ఇప్పుడీ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూ ఒత్తిడిలో ఉన్న యువత, ప్రియాంక మాటలతో ఎంతో ఊరట పొందుతున్నారు. ఒక స్టార్ హోదాలో ఉండి కూడా సామాన్యుల కష్టాలను, వారి జీవన పోరాటాన్ని ఇంత సున్నితంగా అర్థం చేసుకోవడం ప్రియాంకలోని మానవత్వాన్ని చాటి చెబుతోందని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. ప్రియాంక చోప్రా చేసిన వ్యాఖ్యలు సక్సెస్ అనే మాటకు ఒక కొత్త నిర్వచనాన్ని ఇచ్చింది. కెరీర్ లో ఎత్తుపల్లాలను చూసి కుంగిపోకుండా? కుటుంబాన్ని కాపాడుకోవడమే అతిపెద్ద లక్ష్యంగా పెట్టుకుని పోరాడే ప్రతి సామాన్యుడికి ఆమె మాటలు ఒక పెద్ద సెల్యూట్ లా నిలిచాయి.

# ప్రధాని మోదీపై ‘కాంతార‘ నటుడు ఫైర్

అంతర్జాతీయ ఉద్రిక్తతలు, ఇంధన కొరత నేపథ్యంలో దేశ ప్రజలందరూ ఐకమత్యంగా ఉండాలని ప్రధాని మోదీ పిలుపునివ్వడంపై ‘కాంతార‘ నటుడు కిషోర్ సోషల్ మీడియా వేదికగా విరుచుకుపడ్డారు. గత పదేళ్లలో దేశాన్ని కులమతాల వారీగా విడగొట్టి, ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని కలిసి ఉండాలని అడుగుతున్నారని ఆయన ప్రశ్నించారు.

దేశాన్ని హిందువులు, ముస్లింలు, క్రైస్తవులుగా విడగొట్టి ప్రజల మధ్య ద్వేషాన్ని నింపిన తర్వాత, ఇప్పుడు విపత్తులు వస్తున్నాయని అందరినీ ఏకం కావాలని కోరడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. నోట్ల రద్దు, రఫేల్ ఒప్పందం, కరోనా లాక్‌డౌన్, అగ్నివీర్, వ్యవసాయ చట్టాల వంటి కీలక నిర్ణయాల సమయంలో ప్రజలను, ప్రతిపక్షాలను కనీసం సంప్రదించారా? అని నిలదీశారు. కరోనా సమయంలో సుమారు 50 లక్షల మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయినా ప్రభుత్వం వారిని లెక్కలోకి తీసుకోలేదని కిషోర్ మండిపడ్డారు. ప్రజలు గొర్రెల మందలా చావడానికి సిద్ధంగా లేరని హెచ్చరించారు. మణిపూర్, కశ్మీర్, లడఖ్ సమస్యలపై ప్రధాని మౌనాన్ని ఆయన తప్పుబట్టారు.

యుద్ధ నేరాలకు పాల్పడుతున్న దేశాధినేతలను (ఇజ్రాయెల్) కౌగిలించుకునే ముందు ప్రజల అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నిస్తూ, ప్రధాని తీరును ‘నాన్-బయోలాజికల్ మ్యాడ్నెస్‘ (అశాస్త్రీయమైన వెర్రితనం)గా అభివర్ణించారు. దేశ అత్యున్నత పదవికి గౌరవం ఇవ్వలేని వారు ఆ పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు.



# కరుప్పు.. సూర్య కమ్ బ్యాక్ పక్కా?

కోలీవుడ్ స్టార్ హీరోల్లో సూర్య స్టైల్ ప్రత్యేకం. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలకు పూర్తి భిన్నంగా కథాబలమున్న సినిమాలతో పాటు సరికొత్త కథలు, క్యారెక్టర్లతో ప్రత్యేక గుర్తింపుని సొంతం చేసుకున్న సూర్య గత కొంత కాలంగా వరుస ఫ్లాపులు, డిజాస్టర్లతో సతమతమవుతూ రేసులో వెనబడిపోయారు. ఒక దశలో వరుస బ్లాక్ బస్టర్లని సొంతం చేసుకున్న సూర్య ఇప్పుడు సరైన హిట్ల కోసం ఎదురు చూస్తున్నాడు. -జైభీమ్- తరువాత సూర్య హిట్టు మాట విని ఏళ్లు గడుస్తున్నాయి. సామాజిక సమస్య నేపథ్యంలో చేసిన -ఈటీ- ఫలితాన్ని ఇవ్వలేదు.



భారీ అంచనాలతో పాన్ ఇండియా వైడ్‌గా సంచలనాలు సృష్టించాలని చేసిన ఫాంటసీ యాక్షన్ మూవీ -కంగువా- బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచి షాక్ ఇచ్చింది. రూ.300 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తే అందులో రూ.100 కోట్లు మాత్రమే తిరిగి రాబట్టి డిజాస్టర్‌గా బాప్ అనిపించుకుంది.

రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా చేసిన -రెట్రో- కూడా ఇదే ఫలితాన్ని అందించి సూర్యని ఆలోచనలో పడేసింది. దీంతో కంగారుపడిన సూర్య ఆలోచించి అడుగులు వేయడం మొదలు పెట్టారు.

సక్సెస్ కోసం ఆర్జే బాలాజీ చెప్పిన -కరుప్పు- కథని నమ్మి రూటెడ్ స్టోరీతో సినిమా చేశారు. త్రిష కథానాయికగా నటించిన ఈ మూవీ రిలీజ్‌కు రెడీ అయినా ప్రస్తుతం ఉన్న పోటీ దృష్ట్యా మేకర్స్ ఈ మూవీ రిలీజ్‌ని మే 14కు వాయిదా వేశారు. దీనితో పాటు తెలుగు డైరెక్టర్ వెంకీ అట్లూరితో కలిసి తెలుగు స్ట్రెయిట్ ఫిల్మ్ -విశ్వనాథ్ అండ్ సన్స్- చేశారు.

# ఓవైపు కామెడీ.. ఓవైపు హారర్.. ఆసక్తికరంగా ‘రాకాస’ ట్రైలర్

సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటిస్తున్న చిత్రం ‘రాకాస’. హారర్ కామెడీ జోనర్‌లో ఈ సినిమాను మాసన శర్మ తెరకెక్కించారు. ఇప్పటికే విడుదలైన సినిమా టీజర్, పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ని విడుదల చేశారు. ఓవైపు కామెడీతో నవ్వులు పూయిస్తూనే.. మరోవైపు హారర్‌తో భయపెడుతోంది ఈ సినిమా ట్రైలర్. ఇక ఈ సినిమాలో గెటప్ శ్రీను, తనికెళ్ల భరణి, బ్రహ్మాజీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. అనుదీప్ దేవ్ ఈ సినిమాకి సంగీతం అందించాడు. పింక్ ఎలిఫాంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల ఈ సినిమాని నిర్మించింది. ఈ సినిమా ఏప్రిల్ 3వ తేదీన విడుదల కానుంది. ఈ సినిమా ట్రైలర్‌ని మీరు చూసేయండి...



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613